


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు కుటుంబాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం పరామర్శించారు. హైదరాబాద్‌లో కావూరి నివాసానికి వెళ్లిన సీఎం.. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. కుటుంబీకులతో మాట్లాడిన చంద్రబాబు.. కేంద్ర మంత్రిగా, ప్రజాప్రతినిధిగా కావూరు సాంబశివరావు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.





ఇటీవల మృతి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కుటుంబాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి.. దొర చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ పోలీసు విభాగంలో కీలక బాధ్యతల్లో పనిచేసిన ఆ శాఖను ఉన్నత శిఖరాలపై నిలిపేందుకు హెచ్‌జే దొర చేసిన కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

# ఐటీనుంచి ఏటీవైపు..

## గ్లోబల్ బ్రాండ్‌ను సంతరించుకోనున్న అన్నపూర్ణ ఆంధ్ర

### ఏపీలో ఆవిష్కరించనున్న 'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్'... సీఎం చంద్రబాబు దార్శనికతకు ఇది నిలువుటద్దం






సేద్యానికి సాంకేతికతను అనుసంధానించి –అగ్రి టెక్‌లో విప్లవాత్మక ఫలితాలు రాబట్టేందుకు ఆంధ్రలో క్రమంగా అడుగులు పడుతున్నాయి. ప్రాకృతిక ఆధునిక విధానల మేళవింపుగా.. సరికొత్త సాగు సూత్రాన్ని ఆవిష్కరించేందుకు ఏపీ ప్రభుత్వం అడగులేస్తోంది. 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఏర్పాటు చేద్దామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు తాజా ప్రతిపాదనను –ఇందులో భాగంగానే చూడాలి. –ఐఎస్‌బీ తరహాలో ఐఎస్‌ఏ డీమ్డ్ వర్శిటీ ఏర్పాటు చేద్దామనడం ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అద్దంపడుతోంది. భవిష్యత్ సేద్యాన్ని.. ప్రజాహార అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని.. ఆధునిక సాగు సొబగులకు అంకురార్పణ జరగాలంటే 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' వ్యవస్థ ఏర్పాటు ఒక్కటే సరైన అడుగుగా ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వసిస్తున్నారు.

2



## త్యాగనిరతికి నిలువెత్తు ఆకృతి

- నేడు అమరావతిలో 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహావిష్కరణ
- ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు
- అమరావతి, విజయవాడలో పర్యటన

అమరావతిలోని శాఖమూరు పార్కు వద్ద 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటైంది. నేడు పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని ఉదయం 11:15 నిమిషాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీరాముల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా 6.8 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తయ్యాయి.

- 2వ పేజీలో




## థాంక్యూ.. 'మన మిత్ర'

- వాట్సాప్ గవర్నెన్స్‌కు టెన్త్ విద్యార్థుల ఆదరణ
- హాయ్ అనగానే.. చేతిలో వాలిన హాల్ టికెట్లు
- 3.16 లక్షల హిట్‌లు.. 2.38 లక్షల మంది డౌన్‌లోడ్

- వివరాలు 5 లో..

## త్వరలో మెట్రో పనులు

### హడ్కో యువిన్ సదస్సులో నారాయణ వెల్లడి



4



5

## పోలవరం శరవేగం

### సొరంగాలకు కేంద్రంనుంచి అదనపు నిధులు

### గ్యాంట్రీ క్రేన్‌ల కొనుగోలుకు రూ.47.98 కోట్లు




## అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- టెన్త్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్
- ఒత్తిళ్లను లోనుకావొద్దు
- మంత్రులు అచ్చెన్న, సవిత

- వివరాలు 3,4 లో..

# ఐటీనుంచి ఏటీవైపు..



- గ్లోబల్ బ్రాండ్‌ను సంతరించుకోనున్న అన్నపూర్ణ ఆంధ్ర
- ఏపీలో ఆవిష్కరించనున్న 'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్'
- సీఎం చంద్రబాబు దార్శనికతకు ఇది నిలువుటద్దం
- రేపటి తరానికి పుట్టుకురానున్న సేద్యపు ఇంజనీర్లు!

అమరావతి (చైతన్య రథం): సేద్యానికి సాంకేతికతను అనుసంధానించి –అగ్రి టెక్‌లో విప్లవాత్మక ఫలితాలు రాబట్టేందుకు ఆంధ్రలో క్రమంగా అడుగులు పడుతున్నాయి. ప్రాకృతిక ఆధునిక విధానాలను మేళవించి.. సరికొత్త సేద్యం విధానాన్ని ఆవిష్కరించేందుకు ఏపీ ప్రభుత్వం అడగులేస్తోంది. ఇందులో భాగంగా 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఏర్పాటు చేద్దామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు తాజా ప్రతిపాదన –సామాన్య మెదళ్లకు అంతుచిక్కని గొప్ప శుభారంభమే. రెండురోజుల క్రితం జరిగిన కలెక్టర్ల సమావేశంలో వివిధ అంశాలపై లక్ష్యాలను నిర్దేశిస్తూనే.. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అకస్మాత్తు ప్రతిపాదన ఇది. –ఐఎస్‌బీ తరహాలో ఐఎస్ఏ (ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రిలక్చర్) డీమ్డ్ వర్సిటీ ఏర్పాటు చేద్దామన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అద్దంపట్టేదే. భవిష్యత్ సేద్యాన్ని.. ప్రజల ఆహార అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. ఆధునిక సాగు విధానానికి అంకురార్పణ జరగాలంటే 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' వ్యవస్థ ఆవశ్యకతను చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయాన్ని సాంకేతికతతో అనుసంధానించి, రైతు ఆదాయాన్ని మరింత పెచాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఏఐ ఆధారిత అగ్రిటెక్ సేవలు, కొత్తతరం రైతులకు శిక్షణ, వ్యవసాయంలో ఆవిష్కరణలు ఈ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యాలు కానున్నాయి. ముఖ్యంగా (ఏఐ అగ్రిటెక్).. వ్యవసాయ సమస్యల పరిష్కారానికి కృత్రిమ మేధస్సు ద్వారా రైతులకు సేవలను అందించడం. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని (కొత్తతరం రైతులు) ఆధునిక సాంకేతికతతో కూడిన, లాభసాటి వ్యవసా యాన్ని ప్రోత్సహించే యువతను తయారు చేయడం. సేద్యాన్ని సుస్థిరం చేయడానికి (పరిశోధన మరియు శిక్షణ) వ్యవసాయ అనుబంధ రంగాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక పరిశోధనలు సాగించడం..ఇదీ క్లుప్తంగా ప్రణాళిక స్వరూపం. రైతు సంక్షేమానికి ఆధునిక సాంకేతికతను జోడించి వ్యవసా యాన్ని మరింత లాభసాటిగా మార్చడమే నా లక్ష్యమంటూ చంద్రబాబు చాలాకాలంగా వ్యక్తం చేస్తోన్న ఆలోచనల్లో ఇదే కీలక సారాంశం.

నిజానికి –పాతికేళ్ల కిందట హైదరాబాద్‌లో ఏర్పాటైన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ) ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఒకటి. సేద్యానికీ అదే తరహా అత్యున్నత వ్యవస్థ (ఐఎస్ఏ) ఏర్పాటు దిశగా చంద్రబాబు సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్చలు మొదలుపెట్టింది. అప్పుడు ఐఎస్బీ ఏర్పాటుకు చొరవ చూపిందీ, ఇప్పుడు ఐఎస్ఏ ఏర్పాటు దిశగా అడుగులేస్తోందీ –సీఎం చంద్రబాబే. ఏ ప్రాజెక్టునైనా –చివరి ఘట్టం తరువాతను సైతం ఆలోచించాకే.. మనసులో మాట బయటపెట్టే చంద్రబాబు –'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్' ప్రతిపాదననూ అలాగే ప్రకటించారు. ప్రకటించిందే తడవు.. ప్రపంచంలోనే వ్యవసాయ విద్య, పరిశోధనలో అగ్రగామిగా ఉన్న నెదర్లాండ్స్‌కు చెందిన వాగెనింగెన్ విశ్వవిద్యాలయ (డబ్ల్యూయూఆర్) ప్రతినిధుల బృందంతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌పై తన ఆలోచనల్ని వర్సిటీ ప్రతినిధుల ముందుపెట్టారు.

### జూన్‌నాటికి నివేదిక

వ్యవసాయ, అనుబంధ రంగాల విద్యకు ఏపీ కేంద్రంగా తయారయ్యేలా ఐఎస్ఏ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు వాగెనింగెన్ వర్సిటీ ప్రతినిధుల బృందానికి చంద్రబాబు వివరించారు. ఇందులో భాగస్వాములు కమ్మంటూ ఆహ్వానించారు. వివిధ రంగాల నిపుణులు, సంస్థలతో చర్చించి.. సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలనీ కోరారు. సీఎం చంద్రబాబు అడిగిందే తడవుగా –వాగెనింగెన్ వర్సిటీ ప్రతినిధుల బృందం 'యాక్షన్ ప్లాన్'పై కసరత్తు మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. ప్రపంచంలోని అన్నిరకాల వ్యవసాయ, ఉద్యాన పంటలు ఏపీలో పండుతున్నాయని.. విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ రంగాల్లో రైతులకు చేయూత అందించేలా సూచనలు చేయాలన్నది వర్సిటీ ప్రతినిధులకు చంద్రబాబు చేసిన సూచన. ఐఎస్ఏ ఏర్పాటుకు సంబంధించి జూన్‌నాటికి డీపీఆర్ సిద్ధం చేసేందుకు ప్రతినిధి బృందం ఉద్యుక్తులైనట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా –ఏపీలో ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల్ని పరిశీలించేందుకు వాగెనింగెన్ వర్సిటీ బృందం నాలుగు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనుంది.

### 'సాఫ్ట్‌వేర్ కోడింగ్' కాదు.. ఇక 'సాయిల్ కోడింగ్'

ఈ నినాదాన్నిస్తోంది ముఖ్యమంత్రి చంద్రబాబే. ప్రస్తుతం ఐటీలో వస్తున్న మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయన్నది వాస్తవం. ఒకప్పుడు వేల డాలర్లు పలికిన సాఫ్ట్‌వేర్ సర్వీసులు.. నేడు 'విద్యుత్ ఛార్జీల'స్థాయికి పడిపోయాయి. ఈ తరుణంలో కేవలం డేటాను ప్రాసెస్ చేసే కోడింగ్‌కే పరిమితమైతే ఏదోక సమయంలో వెనుకబడే ప్రమాదం లేకపోలేదు. అందుకే ఇప్పుడు మనకు కావాల్సింది 'సాయిల్ కోడింగ్'. ఐటీ కేవలం సమాచారాన్ని విశ్లేషిస్తే, అగ్రి–టెక్ మనిషి జీవన ప్రమాణాలను, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మారుతున్న కాలం విసిరే సవాళ్లను ఎదుర్కోవడానికి క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు, డేటా సెంటర్లను వ్యవసాయంతో అనుసంధానించడమే సరికొత్త వ్యూహం. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సృష్టించిన ఏఐ, నేడు అదే ఉద్యోగాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. అందుకే క్వాంటం, డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, డ్రోన్లవంటి సరికొత్త విభాగాలవైపు రాష్ట్రాన్ని మళ్లించడం అనివార్యం. సీఎం చంద్రబాబు వేస్తోన్న అడుగులు అటువేపే.

### నెదర్లాండ్స్ స్ఫూర్తి..?

వైశాల్యంపరంగా అమెరికాకంటే 270 రెట్లు చిన్నదైన నెదర్లాండ్స్, నేడు ప్రపంచంలోనే వ్యవసాయ ఎగుమతుల్లో రెండో స్థానంలో ఉందంటే అద్భుతమే. ఆ అద్భుతానికి కారణం అక్కడి వాగెనింగెన్ యూనివర్సిటీ అందించిన సాంకేతిక విజ్ఞానం. వైశాల్యం ముఖ్యం కాదు, వాడే టెక్నాలజీ ముఖ్యమని నెదర్లాండ్స్ నిరూపించింది. అదే మోడల్‌ను ఏపీలో అమలు చేస్తే, ప్రపంచానికే ఆంధ్ర రాష్ట్రం ఆహార భాండాగారంగా మారుతుందనడంలో సందేహాలు అక్కర్లేదు.

### 'మేడ్ ఇన్ ఏపీ'.. కొత్త గ్లోబల్ ట్రెండ్?

దేశానికే అన్నపూర్ణ అని పేరు తెచ్చుకున్న ఆంధ్ర రాష్ట్ర రక్తంలోనే ప్రకృతి సేద్యం ఉంది. దీనికి 'గ్లోబల్ సర్టిఫికేషన్' జోడిస్తే 'మేడ్ ఇన్ ఏపీ' బ్రాండ్ ప్రపంచ మార్కెట్లను శాశించగలుగుతుంది. ధాన్యాన్ని పండించే 'అన్నపూర్ణ'ను.. ప్రపంచానికి నాణ్యమైన ఆహారం, ఆరోగ్యాన్నిచ్చే 'హెల్త్ అండ్ నాలెడ్జ్ హబ్'కు చేర్చబోతున్నాం. అందుకు పడిన మొట్టమొదటి అడుగే –ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రిలక్చర్ డీమ్డ్ వర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన.

### రాయలసీమ హార్టికల్చర్ హబ్

గతంలో డ్రిప్ ఇరిగేషన్.. తరువాత శ్రీశైలం నీటితో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చిన విజన్ ఇప్పటికే కంటిముందున్న దృశ్యం. ఇప్పుడు అది రెండో దశకు (ఫేజ్–2) చేరుతోంది. కేవలం పంట పండించడమే కాదు, ఐఎస్ఏ ద్వారా వ్యాపార విలువను (వాల్యూ అడిషన్) జోడించి, ప్రాసెసింగ్ పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా సీమ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా అడుగులు పడతాయనడంలో సందేహం లేదు. మారుతున్న ప్రపంచ ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మనల్ని మనం రీ–బ్రాండింగ్ చేసుకునే ప్రక్రియగా చూడాలి!

### అన్నపూర్ణ పునర్వైభవం దిశగా..

మార్పును ముందుగా పసిగట్టే నాయకత్వం ఉన్నప్పుడే –ఏ జాతికైనా ఉజ్వల భవిష్యత్. ఐటీ ఉద్యోగాల అనిశ్చితి.. మన యువతను మళ్లీ మట్టివైపు, మాతృభూమివైపు చూసేలా చేస్తోంది. ఇది కేవలం సాగు కాదు, వందల కోట్ల టర్నోవర్ కలిగిన గ్లోబల్ బిజినెస్. నాడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ప్రపంచాన్ని ఏలిన తెలుగువారు, భవిష్యత్‌లో అగ్రి–టెక్ ఎక్స్‌పర్ట్స్‌గా గ్లోబల్ మార్కెట్‌ను శాసించడానికి సమయాత్తమవుతున్నట్టే!



# త్యాగనిరతికి.. నిలువెత్తు ఆకృతి

- నేడు అమరావతిలో 58 అడుగుల
- అమరజీవి కాంస్య విగ్రహావిష్కరణ
- ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు
- అమరావతి, విజయవాడలో పర్యటన

*అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి, విజయవాడలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అయిన అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం రంజాన్ పవిత్రతను చాటుతూ ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. ఉదయం 11:15 గంటలకు అమరావతిలో శాఖమూరు పార్కువద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. అమరజీవి త్యాగానికి స్ఫూర్తిగా ఈ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా 6.8 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్‌ను ఉపయోగించారు. రెండో దశలో ఇక్కడ మ్యూజియం, ఫోటో గ్యాలరీ, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మించనున్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్ర సాధనకు 58 రోజులపాటు పోరాడిన శ్రీరాములు త్యాగాన్ని చాటిచెప్పేలా ఈ స్మృతీవనాన్ని తీర్చిదిద్దనున్నారు. సాయంత్రం 05:40 గంటలకు విజయవాడ చేరుకుని ముస్లిం సోదరుల గౌరవార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీలకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారితో కలిసి ఆయన ఇఫ్తార్ విందు స్వీకరిస్తారు.*



## రాష్ట్రానికి వర్ష సూచనలు

- ఉత్తరాంధ్రలో పిడుగులపై అప్రమత్తం
- విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రానున్న మూడురోజులు ఓ వైపు ఎండలు, మరోవైపు మేఘావృతమై విభిన్న వాతావరణం నెలకొననున్నట్లు ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడిం చింది. ద్రోణి, నైరుతి దిశ నుంచి వీచే గాలుల ప్రభావంతో సోమ వారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ పేర్కొంది. అలాగే అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడ క్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసేందుకు అవకాశం ఉంటుంది. ఆకస్మిక వర్షాలతో పడే పిడుగుపాట్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించింది.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులు

- పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు
- గ్రామస్తులతో కలిసి భోజనం



పాలకొల్లు (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఆగర్తిపాలెం గ్రామ స్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో గ్రామస్తులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఆదివారం సెలవు రోజైనా మండుటెండలో రోజంతా స్మశాన వాటిక పనుల్లో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుంచియువత, పెద్దలు శ్రమదానంలో పాల్గొన్నారు. గత ఇరవై, ముప్పై ఏళ్ల కిందట గ్రామాల్లో కనిపించిన ఐక్యత మళ్లీ కనిపించింది. శ్రమదానంలో పాల్గొన్న గ్రామస్తులకు స్వయంగా భోజనాలు వడ్డించి గ్రామస్తులతో మంత్రి నిమ్మల కలిసి భోజనం చేశారు. పాలకొల్లు నియోజక వర్గంలో స్మశాన వాటికలను సుందరీకరణగా తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యమని వివరించారు. పాలకొల్లు నియోజకవర్గంలో స్మశాన వాటికలను రోల్ మోడల్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా సీఎస్ఆర్ నిధులతో పాటు గ్రామస్తుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నాం. మనిషి పుట్టుక ఎంత ముఖ్యమో.. చనిపోయిన తరువాత చివరి మజిలీ కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.

## గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మంత్రి కందుల జన్మదిన శుభాకాంక్షలు

రాజమండ్రి(చైతన్యరథం): టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని బుచ్చయ్య చౌదరి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇద్దరూ ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బుచ్చయ్య చౌదరి ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వారు భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలందించాలని, ఎల్లప్పుడూ ప్రజాసేవలో ఉంటూ అందరికీ మార్గదర్శకంగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్



- ఒత్తిళ్లకు లోనుకాకుండా పరీక్షలు రాయాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమవుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ఉన్న త లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు మరో కీలక అడుగు వేస్తున్న ఈ సమయంలో లక్ష్యంపైనే దృష్టి పెట్టి శ్రమించాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పక లభిస్తుందని, ధైర్యంగా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యా ర్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపా యాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం కల్పించడం, అవసరమైన చోట వైద్య బృందాలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు.

## బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పర్యటన

- జుర్రేరులో అభివృద్ధి పనుల పరిశీలన
- అవుకు ఇళ్ల స్థలాల భూముల పరిశీలన



బనగానపల్లె(చైతన్యరథం): నియోజకవర్గంలో ఆదివారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. బనగా నపల్లెలో జుర్రేరు వాగు సైడ్ వాల్ అభివృద్ధి పనులు, జుర్రేరు వాగుపై నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బనగానపల్లెలోని కూరగాయల మార్కెట్‌లో చేపలు, మాంసం షాపుల కోసం నూతనంగా నిర్మి స్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. బనగానపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరుల కోసం నూతనంగా నిర్మిస్తున్న షాదీఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. దాదాపు ఇప్పటికే 90%పైగా పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు సకాలం లో పూర్తి చేసి, ఏప్రిల్ నెలాఖరు నాటికి ముస్లిం సోదరులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**అవుకు ఇళ్ల స్థలాల పరిశీలన**

అనంతరం అవుకుమెట్ట ప్రాంతంలో ఇళ్ల స్థలాలను పరిశీలించారు. అవుకు మెట్ట ప్రాంతంలో ఇళ్ల పట్టాల పంపిణీ కోసం వాటిని పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఇల్లు లేని అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇళ్ల పట్టాల పంపిణీకి అనువైన స్థల ఎంపిక కోసం గతంలో జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ మేరకు ఎస్సార్ బీసీ భూములు, వెంకటేశ్వరస్వామి ఆలయ, ఇతర దేవాదాయ శాఖకు చెందిన భూములను పేదల ఇళ్ల స్థలాల పంపిణీ కోసం ఇప్పటికే ఎంపిక చేశారు. ప్రత్యామ్నాయంగా దేవాదాయ శాఖ కు ఇతర భూములను కేటాయించేందుకు కొన్నింటిని గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ భూముల బదలాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయితే త్వరితగతిన కాలనీని అభివృద్ధి చేసి దాదాపు 3,500 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేయ నున్నట్లు మంత్రి తెలిపారు.

## ఆలయాలను సందర్శించిన మంత్రి స్వామి

కుటుంబసమేతంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



అమరావతి (చైతన్యరథం): తిరుపతి, కాణిపాకం, శ్రీకాళహస్తి, తిరుచానూరు దేవాలయాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి కుటుంబసభ్యులతో కలిసి ఆదివా రం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకా క్షించారు. ప్రజల ఆశీస్సులు ఆశీర్వాదంతో ఎన్డీఏ ప్రభుత్వ పాలన సుదీర్ఘకాలం కొనసాగాలని, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచేలా చూడాలని భగవంతుని ప్రార్థించారు.

## తిరుమలలో అధునాతన వంటశాల

- రూ.120 కోట్ల వ్యయంతో నిర్మాణం



తిరుమల(చైతన్యరథం): వచ్చే శ్రీవారి భక్తులకు నాణ్యమైన, రుచికరమైన వంటకాలను అందించే లక్ష్యంతో భారీ వంటశాల నిర్మాణానికి టీటీడీ చర్యలు చేపట్టింది. రిలయన్స్ సంస్థ సహకా రంతో రూ.120 కోట్ల వ్యయంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధునాతన వంటశాల నిర్మించనుంది. వంటశాల తో పాటు డైనింగ్ హాల్స్ ఏర్పాటు చేయనున్నారు. వంట విధానం, ప్రసాదాల పంపిణీని ఆటోమేషన్ చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా టీటీడీ అన్నదానంలో మార్పులకు శ్రీకారం చుడుతోంది. కలియుగ వైకుంఠ నాథుడి దర్శనానికి ప్రపంచం నలుమూల నుంచి వచ్చే భక్తులకు నాలుగు దశాబ్దాలుగా ఉచిత అన్నదాన వితరణ చేస్తున్నారు. అయితే సేవ లను మరింత విస్తృతం చేయడానికి టీటీడీ ప్రణాళికలు రూపొం దిస్తోంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా తరిగొండ వెంకమాంబ అన్నవితరణ కేంద్రాన్ని ఆధునికీకరించడంతో పాటు విస్తరించడానికి చర్యలు చేపడుతోంది. ఒకేసారి నాలుగు వేల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించేందుకు వీలుగా నిర్మించి న వెంగమాంబ అన్నదాన సత్రం భక్తుల రద్దీ పెరగడంతో ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో రిలయన్స్ సంస్థ అన్నదాన సత్ర నిర్మాణానికి రూ.120 కోట్లను విరాళంగా ఇవ్వడానికి ముందుకొచ్చింది.

చైతన్యరథం

# గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం



- దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ
- రాయచోటిలో రూ.70 లక్షలతో పనులు
- పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటి నియో జకవర్గం సంబేపల్లి మండలంలో ఆదివారం రవాణా, యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మా ణానికి సంబంధించిన భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలలో భాగంగా నారాయణరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సుద్దలవాండ్లపల్లిలో సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించ సున్న శ్రీకృష్ణ దేవాలయానికి మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం పి.ఎన్ కాలనీ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పార్వతి పరమేశ్వరుల శివాలయానికి భూమిపూజ నిర్వహించారు. పి.ఎన్ కాలనీ గ్రామంలోని మినరెడ్డి గారి పల్లిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న రామస్వామి ఆల యానికి భూమిపూజ చేశారు. గున్నికుంట్ల గ్రామం కత్తివాండ్లపల్లిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న శివాలయం దేవ స్థానానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధి కోసం మొత్తం రూ.15 కోట్లు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం నాలుగు దేవాలయాల నిర్మాణానికి రూ.70 లక్షల నిధులతో భూమిపూజ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం బలోపేతం కావడానికి దేవాలయాల అభివృద్ధి ఎంతో అవసరమని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మరియు శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

## ఈ ఏడాదీ అదరగొట్టాలి

- టెన్త్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి
- బీసీ సంక్షేమ మంత్రి సవిత పిలుపు
- నేటి నుంచే పరీక్షలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షలకు హాజరయ్యే బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శు భాకాంక్షలు తెలిపారు. ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు రాబట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 13,604 మంది బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు హాజరవుతున్నారు. వారిలో బీసీ హాస్టళ్ల విద్యార్థులు 8,068 మంది, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 5,536 మంది ఉన్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు రాబట్టడానికి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, మెటీరియళ్లు అందజేశామని వివరిం చారు. టెన్త్ విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. గతేడాది ఎంజేపీ స్కూళ్ల విద్యా ర్థులు పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా ఎంజేపీ విద్యార్థులతో పాటు బీసీ హాస్టళ్ల విద్యార్థులు కూడా టెన్త్ పరీక్షల్లో వంద శాతం మేర ఉత్తీర్ణతా శాతం సాధించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని ఆకాంక్షించా రు. డీబీసీడబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వెంటే ఉండి పరీక్ష పూర్తయ్యాక స్కూళ్లకు క్షేమంగా తీసుకురావాలని ఆదేశించారు.

## కావూరి కుటుంబానికి పల్లా పరామర్శ

హైదరాబాద్(చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదివారం హైదరాబాదులోని కావూ రి సాంబశివరావు నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామ ర్శించారు. కావూరి మృతికి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రజాసేవలో విశేష సేవలు అందించిన నాయకుడిగా కావూరి సాంబశివరావు సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిం చారు. ఆయన విశాఖ ఎంపీ శ్రీ భరత్, పలువురు నాయకులు ఉన్నారు.



## రాయచోటిలో ప్రజాదర్బార్



- పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- ప్రజల నుంచి అర్జీల స్వీకరణ

రాయచోటి(చైతన్యరథం): చిన్నమండెం మండలం బోరెడ్డిగారి పల్లిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వగృహంలో ఆదివా రం ప్రజా దర్బార్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు అర్జీలు అందజేశారు. ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విన్న మంత్రి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# త్వరలో విశాఖ, విజయవాడ మెట్రో పనులు




- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- హడ్కో యువిన్ ప్రాంతీయ సదస్సుకు హాజరు
- హడ్కో నిధులతో పట్టణాల్లో మౌలిక వసతులు
- మంజూరు చేయడం శుభపరిణామమని ప్రశంసలు

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖలో మున్సిపాలిటీల్లో మౌలిక వసతులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధికి నిధుల సమీకరణ, స్థానిక సంస్థల బలోపేతంపై హడ్కో రెండురోజుల వర్క్ షాప్ జరిగింది. హడ్కో యువిన్ మొదటి ప్రాంతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా పురపాలక మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్, హడ్కో సీఎండీ సంజయ్ కుల్‌శ్రేష్ఠ, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి హడ్కో ఇప్పటివరకూ రూ.51 వేల కోట్లు రుణాలు మంజూరు చేయడం మంచి పరిణామం. పట్టణ స్థానిక సంస్థలు ప్రాజెక్టుల అభివృద్ధిలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. టైర్ -2, టైర్ - 3 పట్టణాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. హడ్కో ప్రారంభించిన యువిన్ ద్వారా పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధుల సమీకరణ సులభం అవుతుంది. ఆయా పట్టణాలకు ఉన్న ఆస్తులను తనఖా పెట్టడం ద్వారా రుణాలు ఇచ్చేలా యువిన్






ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. పట్టణాలను మెరుగైన జీవన ప్రమాణాలతో పెట్టుబ డులకు అనుకూలమైన వాటిగా మార్చాలి. ఏపీలో పట్టణా భివృద్ధికి సహకరిస్తున్న హడ్కోకు నా ధన్యవాదాలు. విశాఖ, మెట్రో ప్రాజెక్టుపై కేంద్రం మరోసారి నివేదిక కోరింది. వీలైనం త త్వరలో విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను ప్రారం భిస్తాం. మెట్రో ప్రాజెక్ట్ ఆలస్యం జరగకుండా ఉండేందుకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాం. గత ప్రభుత్వం చేపట్టిన హౌసింగ్ ప్రాజెక్టులపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని తెలిపారు. విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తాం..ఈ ప్రాజెక్టును వీఎంఆర్‌డీఏ సమీక్షిస్తోందని వివరించారు.

చైతన్యరథం

# పెద్దపులి కోసం హనుమాన్ బృందాలు

- జనావాసాల్లోకి రాకముందే పట్టుకోవాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం
- రేడియో కాలర్ ట్రాకింగ్‌తో కదలికల గుర్తింపు

రాజమండ్రి(చైతన్యరథం): పరిసర ప్రాంతాల్లో జనావాసాల మధ్య సంచరించి ప్రజలను భయభ్రాంతులకి గురి చేసిన పెద్ద పులి మరోసారి జనావాసాలకు సమీపంగా వస్తున్నట్టు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. గత నెలలో కూర్మాపురం వద్ద బంధించి నిపుణుల సూచన మేరకు పులి మెడలో రేడియో కాలర్ వేసి సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలిపెట్టగా అది తిరిగి జనా వాసాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మేరకు అటవీశాఖ అధికారులకు రేడియో కాలర్ ట్రాకింగ్ సిస్టం నుంచి సందేశం అందగా విషయాన్ని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. విషయం తెలిసిన వెంటనే 'హనుమాన్' బృందాలను అప్రమత్తం చేయాలని అధికారు లను ఆదేశించారు. పులి కదలికలను ఎప్పటికప్పుడు అంచనా వేసి దాన్ని సురక్షితంగా బంధించి విశాఖ జూ పార్క్‌లో వదలాలని సూచించారు. అందుకోసం రాజమండ్రి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆధ్వర్యంలో 10 హనుమాన్ బృందాలను ప్రత్యేకంగా నియమించారు. పులి మెడలో ఉన్న రేడియో కాలర్ ట్రాకింగ్ సిస్టం సందేశాల ఆధారంగా పులి తిరిగి జనావాసాల మధ్యకు రాక ముందే సురక్షితంగా పట్టుకోవాలని తెలిపారు. పులి కదలిక లపై సమీప ఆవాసాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రాణనష్టం, జంతు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియ పర్యవేక్షణ బాధ్యతను పీసీసీ ఎఫ్ పి.వి.చలపతిరావుకి అప్పగించారు. ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, హనుమాన్ బృందాలు సమర్ధ వంతంగా పని చేస్తున్నాయని తెలిపారు. ప్రజలు కూడా సంయ మనంతో వ్యవహరిస్తూ అటవీ సిబ్బందికి సహకరించాలని కోరారు.



## థ్యాంక్యూ...మనమిత్ర

- వాట్సాప్ గవర్నెన్స్‌కు టెన్త్ విద్యార్థుల ఆదరణ
- 3.16 లక్షల హిట్‌లు..2.38 లక్షల మంది డౌన్‌లోడ్




అమరావతి (చైతన్యరథం): మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను పదో తరగతి విద్యార్థులు గణనీయంగా వినియోగించుకుని తమ హాల్ టికెట్లను లక్షల సంఖ్యలో దీని ద్వారా పొందారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 నెంబరు ద్వారా పొందే సదుపాయం కల్పించింది. ఈ సదుపాయాన్ని పదో తరగతి విద్యార్థులు పెద్ద ఎత్తున వినియోగించకుని హాల్ టికెట్లు పొందారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌కు పదో తరగతి విద్యార్థుల నుంచి మొత్తం 3,16,990 హిట్‌లు వచ్చాయి. అలాగే 2,38,728 మంది విద్యా ర్థులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్‌లోడు చేసుకున్నారు. విద్యాశాఖ లీప్ యాప్ ద్వారా 65,477 మంది హాల్ టికెట్లు డౌన్లోడు చేసుకోగా, అత్యధికంగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా 7,53,834 మంది హాల్ టికెట్లు పొందారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల్లో డిజిటల్ స్పృహ పెరిగింది. గతానికంటే భిన్నంగా ఈ సారి విద్యార్థులు లక్షల సంఖ్యలో తమ హాల్ టికెట్లను డిజిటల్ రూపంలో ఆన్‌లైన్, మనమిత్ర, లీప్ యాప్‌ల ద్వారా పొందారు. గతంలో ఎక్కువ మంది నేరుగా పాఠ శాలకు వెళ్లి ఫిజికల్‌గా హాల్ టికెట్లు పొందేవారు. ఇప్పుడు ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.

## గోల్డెన్ అవర్‌లో ప్రాణదానం

- నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం
- సకాలంలో స్పందించిన 108 సిబ్బంది
- అత్యవసర చికిత్స..వేగంగా ఆసుపత్రికి
- సురక్షితంగా ఆరుగురు క్షతగాత్రులు

నెల్లూరు(చైతన్యరథం): జిల్లాలోని ఉలవపాడు మండలం మోచర్ల వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 108 అత్య వసర సేవల విభాగం అసాధారణ సమయస్ఫూర్తిని ప్రదర్శించి ఆరుగురి ప్రాణాలను కాపాడింది. వీరేపల్లి గ్రామానికి చెందిన కూలీలు పనుల నిమిత్తం ఆటోలో వెళ్తుండగా మోచర్ల సమీపంలో ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు దురదృష్టవశాత్తూ మరణించగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా మారింది. ప్రమాదం జరిగిన నిమిషాల్లోనే 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుంది. తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాధితులకు ఈఎమ్‌టీ సిబ్బంది అంబులెన్స్‌లోనే అత్యవసర చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి తప్పించారు. క్షతగాత్రులను అత్యంత వేగంగా కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యులకు అప్పగించారు. 108 సిబ్బంది చూపిన ఈ చొరవ వల్ల ఆరుగురు బాధితులు మృత్యువు అంచుల్లో నుంచి బయటపడ్డారు. సకాలంలో చేరుకుని ప్రాణాలు కాపాడిన 108 పైలట్, మెడికల్ సిబ్బంది సేవలను స్థానిక ప్రజలు, బాధితుల కుటుంబసభ్యులు, అధికారు లు కొనియాడారు. క్లిష్ట సమయంలో వారు ప్రదర్శించిన నిబద్ధత అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రస్తుతం క్షతగాత్రులు కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అత్యవసర సమ యాల్లో 'గోల్డెన్ అవర్'లో స్పందించడం ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి నిరూపించింది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పు డు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా 108 నెంబర్‌కు సమాచారం అందించడం ద్వారా ఇలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడుకోవచ్చని అధికారులు గుర్తుచేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రులు మండిపల్లి, ఫరూక్





రాయచోటి(చైతన్యరథం): పట్టణంలో ముస్లిం సోదరులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశా రు. ముఖ్యఅతిథిగా మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఫరూక్, కడప జిల్లా సీనియర్ మైనారిటీ నాయకులు అమీర్‌బాబు పాల్గొన్నారు. మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాల సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాయచోటి నియోజకవర్గం నుంచి వేలాది మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమకు ఒక భాగ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇఫ్తార్ విందులో హిందూ, ముస్లిం సోదరులు కలిసి పాల్గొనడం సామాజిక ఐక్యత కు నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. రాయచోటి ప్రాంత ప్రజలతో తనకున్న అనుబంధాన్ని న్యాయశాఖ మంత్రి ఫరూక్ గుర్తుచేసుకున్నారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం

- బనగానపల్లెలో ఇఫ్తార్ విందు
- పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



బనగానపల్లె(చైతన్యరథం): పట్టణంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. మత సామరస్యం పెంపొందించేలా ఇఫ్తార్ విందు దశాబ్ద కాలానికి పైగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక. కులమతాలకు అతీతంగా అందరూ మత సామరస్యంతో కలిసి మెలిసి ఉండాలన్నదే ఇఫ్తార్ విందు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులందరూ ఐక్యంగా జరుపుకునే ఈ ఇఫ్తార్ విందును గత కొన్ని సంవత్సరాలుగా ఒక సంప్రదాయంగా ప్రతి ఏటా నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా నేడు బనగానపల్లె పట్టణంలోని జుమ్మా మసీద్ నందు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, మత గురువులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పోలవరం పనులు శరవేగం

- సొరంగాలకు కేంద్రం నుంచి అదనపు నిధులు
- గ్యాంట్రీ క్రేన్‌ల కొనుగోలుకు రూ.47.98 కోట్లు



ఏలూరు(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పుడు కేంద్రం నుంచి మరో శుభవార్త వచ్చింది. పనుల్లో భాగంగా అతి కీలకమైన కుడి ప్రధాన కాలువ కనెక్టివిటీ పనుల కోసం కేంద్ర మంత్రి మండలి రూ. 23.47 కోట్ల అదనపు నిధులు అందించడానికి ఆమోదం తెలి పింది. ఇరిగేషన్ హెడ్ వర్క్స్ ప్యాకేజీ నెంబరు 63 తోట గొంది-మామిడిగొంది గ్రామాల మధ్య ఉన్న కొండను తొలిచి నిర్మిస్తున్న జంట సొరంగాల పనులను వేగవంతంగా చేసేందుకయ్యే అదనపు ఖర్చును వినియోగానికి ఈ మొత్తాన్ని ఆమోదించింది. దీనివల్ల 2027 జూన్ నాటికి పూర్తి కావాల్సిన కుడి కాలువ కనెక్టివిటీ టన్నెల్ పనులు 2026 జూన్ నాటికి పూర్తి చేయడమే ప్రభు త్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత ప్రభుత్వ పాలన లో ఐదేళ్లపాటు జంట సొరంగాల పనులను నిర్లక్ష్యం చేయడంతో ప్యాకేజీ నెంబరు 63లో ఎడమ వైపు సొరంగం మధ్యలో కొంతమేర లోపలకు కుంగిపో యింది. దానివల్ల పనులు మరింత జాప్యమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఆరంభం కాగానే పనులు వేగవంతం కావడమే గాక 900 మీటర్ల పొడవున్న ఈ జంట సొరం గాల సామర్థ్యాన్ని 20 వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కుల నీటి పంపిణీ జరి గేలా సొరంగాల విస్తరణ పనులు చేపట్టారు. లోపల కొండరాళ్లు దెబ్బతిన్న ప్రాంతంలో అదనపు పనులు చేయడానికి పనుల వేగం పెంచడానికి వీలుగా మరో గ్యాంట్రీ క్రేన్‌ను ఈ నిధులతో కొనుగోలు చేయనున్నారు. జంట సొరంగాల నిర్మాణానికి ప్యాకేజీ నెంబరు 64లో అదనపు గ్యాంట్రీ సేకరణ బెడ్ పే లైన్ లైనింగ్‌లకు అదనంగా అయ్యే రూ.24.51 కోట్ల ఆర్థిక భారానికి సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. 880 మీటర్ల జంట సొరంగాల విస్తరణ పనులు ఒకేసారి రోజుకు రెండు టీఎంసీల నీటిని మళ్లించేలా డిజైన్ చేశా రు. ఉన్న ఒక్క గ్యాంట్రీతో పనులు చేయడానికి ఎక్కువ సమయం పడుతున్న క్రమంలో కొత్త గ్యాంట్రీ కొనుగోలు చేయనున్నారు.

చైతన్యరథం

# అన్నదాతకు అండగా నిలబడండి

## టీడీపీ శ్రేణులకు ఎంపీ కలిశెట్టి పిలుపు



విజయనగరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్నదాతల జీవన ప్రమాణాలు పెంచే దిశగా చేపట్టిన కార్యక్రమం" రైతన్నా ! మీకోసం" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని నాయకులకు, కార్యకర్తలకు విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. రైతన్నల కష్టం వృధా కాకుండా, వారి ఆదాయ మార్గాలు పెరిగే విధంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. అన్నదాతల కుటుంబాలు సంతోషంగా ఉండాలనే సంకల్పంతో, రైతు గర్వంగా తలెత్తుకునే ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ధ్యేయంగా"రైతన్నా!మీకోసం కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు సంబంధిత వ్యవసాయ అధికారులు, సచివాలయం సిబ్బందితో కలిసి రైతన్నల వద్దకు వెళ్లాలన్నారు. ఆధునిక వ్యవసాయం గురించి అవగాహన కల్పించి రైతుల చేతిలో సాంకేతికత ఉన్నట్లయితే వ్యవసాయానికి ఖర్చు తగ్గుతుందని, దిగుబడి పెరుగుతుందని,దాని కారణంగా నష్టం తగ్గుతుందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం వ్యవసాయంలో డీప్ టెక్, కృత్రిమ మేధస్సు, ఐఓటి, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ సాంకేతికతలను వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు వారికి అవగాహన కల్పించి, రైతులకు రైతు ఐడి ఇవ్వడం ద్వారా ప్రతి రైతు వివరాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థలోకి తీసుకు వచ్చినట్లయితే భూమి రైతు పంట సేవలు అన్నీ ఒకే వేదికపై అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దీనివల్ల రైతుకు సేవలు వేగంగా అందడమే కాకుండా పథకాలు పారదర్శకంగా, సులభతరంగా అమలు అవుతాయన్నారు. ముఖ్యంగా రైతులు సమాజంలో ఏ పంటలకు డిమాండ్ ఉందో, ఎగుమతులకు ఏ పంటలకు అవకాశం ఉందో,రైతుకు ఎక్కడ అధిక ధర లభిస్తుందో విశ్లేషించి డిమాండ్ ఆధారిత పంటలు ఏవైతే ఉన్నాయో అవి పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించే దిశగా నాయకులు, కార్యకర్తలు అధికారులతో వెళ్లి రైతన్నలకు అవగాహన కల్పించాలని విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు కోరారు.

# పుట్టపర్తి షాదీ ఖానాలో ఇఫ్తార్ విందు

## పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

పుట్టపర్తి (చైతన్యరథం): ముస్లిం మైనార్టీలకు అత్యంత పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథులుగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెల్లడి

మడకశిర (చైతన్యరథం): తాగునీటి సమస్య పట్టణంలో లేకుండా చూడడమే లక్ష్యమని ఎమ్మెల్యే రాజు స్పష్టం చేశారు. 26 లక్షలతో పట్టణంలోని తాగునీటి బోర్లకు మోటార్ పంపులు, పైపులు, వీధుల్లో విద్యుత్ దీపాలు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆదివారం పట్టణంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండటంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మూడో రోజులపాటు ద్విచక్ర వాహనంలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రజలకు ఉన్న తాగునీటి సమస్యలు తెలుసుకున్నారు. 26 లక్షల రూపాయలతో తాగునీటి అవసరాల కోసం 20 వార్డుల్లో తాగునీటి సమస్యలు తీర్చాలన్న ఉద్దేశంతో మోటార్ పంపులు. పైపులు. వీధిలైట్లు. తదితర సామాగ్రి మున్సిపల్ కార్మికులకు అందజేశారు. వెంటనే తాగునీటి బోర్లకు అమర్చాలని సూచించారు.



# టీడీపీ మరింత బలోపేతం కావాలి

## విజయనగరంఎమ్మెల్యే అదితి గజపతిరాజు పిలుపు

విజయనగరం (చైతన్యరథం): బలోపేతం చేసే ఆలోచనతో నియోజకవర్గంలో పార్టీని మరింత శాసనసభ్యురాలు పూసపాటి అదితి



విజయలక్ష్మి గజపతి రాజు పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో గ్రామాలు, మండలాలు, డివిజన్ల వారీగా సమావేశాలను నిర్వహించుటకు నిర్ణయించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు 7 వ డివిజన్ లో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో పార్టీ ని బలోపేతం చేసేదిశగా నూతనంగా నియమించిన పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీల సభ్యులు క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడంతో పాటు సోషల్ మీడియాలో కూడా క్రియాశీలకంగా ఉండాలని తెలిపారు.

# ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సారధ్యంలో ఇఫ్తార్ విందు

నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని కోటమిట్టలోని షాదీ మంజిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సారధ్యంలో ఇఫ్తార్ విందు జరిగింది. కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేయర్ దేవరకొండ సుజాత, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్ ఇంతియాజ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి హాజరయ్యారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాసం విరమింపజేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రజా ప్రతినిధులు నమాజ్ చదివారు. ముఖ్యఅతులుగా హాజరైన ప్రజాప్రతినిధులకు దివ్య ఖురాన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మంత్రి నారాయణ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో కలిసి కడుతున్న ఇంటర్నేషనల్ స్కూల్ రాష్ట్రంలో మరొకటి లేదని, అబ్దుల్ అజీజ్ కనుమూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఉచిత అన్నదానం ప్రారంభించారని అజీజ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అయిన తర్వాత ముస్లింలకు ఎన్నో విధాలు మంచి జరిగిందని తెలిపారు. చిన్ననాటి నుండి ముస్లింల మధ్యనే పెరిగామని గుర్తు చేసుకున్నారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వం ఏర్పడిన ప్రతిసారి ఇఫ్తార్ విందు అనవాతిగా చేస్తూనే ఉంటామని అన్నారు. ప్రపంచం మొత్తం యుద్ధ వాతావరణంలో ఉందని ప్రపంచశాంతి కోసం మీరు చేస్తున్న ప్రార్థనలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. మీ ప్రార్థనలో మీ ఆశీస్సులు చంద్రబాబునాయుడుకు ఉండాలని కోరారు. టిడిపి ముస్లింల పక్షపాతి అని మైనార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ముస్లిం సోదర సోదరీమణులు నిష్టాగరిష్టలతో ఉండే ఉపవాసాలు సర్వ మానవాళికి మేలు చేస్తాయని తెలిపారు. కార్యక్రమానికి ఆహ్వానించిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు ధన్యవాదాలు. ముస్లింలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ముస్లిం సోదరునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మన భారతదేశం సర్వ మతాల సమ్మేళనమని, మన దేవుళ్ళు వేరైనా మనం కలిసి మెలిసి ఉంటామని తెలిపారు. అబ్దుల్లా ముస్లింల కోసం ఎంతో శ్రమిస్తున్నారని వారి ఉన్నత చదువులకు ఎంతో ఉన్నతంగా ఆలోచిస్తున్నారని అందరినీ ఉన్నతంగా చదివించాలని కోరారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవలతో కొత్త వెలుగులు

## ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనమ్మ కితాబు



హైదరాబాద్ (చైతన్యరథం): మధ్యతరగతి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడంలో, వారి ఆరోగ్య రక్షణ, వారి పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు, సాంస్కృతిక పరిరక్షణ, సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ సంస్థ సేవలు వెలకట్టలేనివని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్లో జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెలుగురాష్ట్రాల్లోని పలు సేవా సంస్థలకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ నుంచి ఎంపికైన అతికొద్ది సేవాసంస్థల్లో ఒకటైన ప్రత్తిపాటి ఫౌండేషన్ కార్యకలాపాలు, సామాజిక సేవపై నారా భువనేశ్వరి సంతోషంతో కూడిన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్ బాబును ప్రత్యేకంగా అభినందించిన భువనేశ్వరి, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సత్కరించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం కావాలని, విద్య, వైద్య, సామాజిక అంశాల్లో ఉత్తమ సేవలతో తెలుగు ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోవాలని భువనేశ్వరి ఆకాంక్షించారు. పురస్కారం అందచేసిన శ్రీమతి నారా భువనేశ్వరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి శరత్ బాబు.. ఎన్టీఆర్ ట్రస్ట్ స్ఫూర్తితోనే ప్రత్తిపాటి ఫౌండేషన్ ను స్థాపించినట్టు చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రజలకు మరింత చేరువయ్యేలా చూస్తామని శరత్ నారా భువనేశ్వరికి తెలియచేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉంది : ఎమ్మెల్యే కందికుంట

కదిరి (చైతన్యరథం): ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కదిరి పట్టణంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా అనిపించిందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ముస్లిం మత పెద్దలు సోదరులు ఎంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, కొంత సమయం గడపడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. మత సామరస్యాన్ని పెంపొందిస్తూ అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ షాహమీర్ పీర్ ఖాద్రీ షాహమీరి గారు,డీఎస్పీ శివనారాయణ స్వామి,టీడీపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ ఆల్ఫా



ముస్తఫా, మహబూబ్ భాష, జిలాన్, టీడీపి నాయకులు బహుద్దీన్ తదితరులు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

పెనమలూరు (చైతన్యరథం): చేసిన మంచిని మర్చిపోకుండా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని శాసనసభ్యులు బోడే ప్రసాద్ పిలుపునిచ్చారు. తాడిగడప మునిసిపాలిటీలోని యనమలకుదురులో వినాయక నగర్, కట్ట ప్రాంతంలోని సుమారు 12 రోడ్లు, డ్రైనేజీలను పూర్తిస్థాయిలో మూడున్నర కోట్ల నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. కార్యకర్తలు,అభిమానులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ స్థానికులు పలికిన స్వాగతం, వ్యక్తపరిచిన ఆనందాన్ని నేను జీవితంలో మర్చిపోలేనన్నారు. మున్సిపాలిటీలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల్లోనే మున్సిపాలిటీలో దాదాపు 40 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసామన్నారు. పనులు చేసే కొద్దీ తమకు డ్రైనేజీ, రోడ్లు వేయండి అంటూ ఆఫీస్‌కు వస్తున్నారని గడిచిన రెండు సంవత్సరాల్లోనే చాలా చేసామని వెల్లడించారు. వచ్చే మూడు సంవత్సరాల సమయంలో మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. దీనిని గమనించి ప్రజలు ఓర్పుగా, సహనంగా ఉండాలని కోరారు. వచ్చే ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్ రోడ్లు, సీ ఆర్‌డీఏ నిధులతో సుమారు 120 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. యనమలకుదురులో ముఖ్యంగా త్రాగునీటి సమస్య ఉంది దీనిని పరిష్కరించడానికి 19 కోట్లతో మంచినీటి పైప్ లైన్ లో వేయటానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. నియోజవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించిన మున్సిపల్ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# అర్హులందరికీ ఉద్యోగాల కల్పనే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం):చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర ఐటీ,సమాచార పౌర సంబంధాలు, ఎన్ఆర్ఐ,తెలుగు సాంస్కృతిక, మైనార్టీ శాఖల మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. హిందూపురం సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఆదివారం హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ సౌజన్యంతో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈఐఎల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ జాబ్ మేళాకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు హిందూపురం ఎంపీ పార్థసారథి ,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,ఇతర కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు డైరెక్టర్లులతో కలసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగాల కలపని ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర ఐటీ , విద్యాశాఖ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక జాబ్ మేళా ను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా పెట్టుకున్నారని వెల్లడించారు. హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో ప్రముఖ కంపెనీల్లో సుమారు 5000 మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా ఈరోజు భారీ జాబ్ మేళాను ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే బాలకృష్ణను కొనియాడుతూ మాజీ మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సత్యసాయి జిల్లాలో ఎన్నో అంతర్జాతీయ పేరుగాంచిన కియా వంటి కార్ల పరిశ్రమతో పాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కావడం వల్ల వేలాది మందికి ఉద్యోగాలు రావడానికి ఏ మాత్రం కొదవ లేదన్నారు. అయితే నిరుద్యోగ యువతీ యువకులు ఆయా రంగాల్లో వృత్తి విద్యల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు అంతేకాకుండా ఉద్యోగం పొందిన అభ్యర్థులు ఆయా కంపెనీల సూచన మేరకు విధుల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి పేరును సంపాదించుకోవాలని కోరారు. ఉద్యోగం పొందిన యువతీ యువకులు ఆయా రంగాల్లో కష్టపడి పనిచేసి కంపెనీ అభివృద్ధికి తోడ్పాటునిస్తే ఆ వ్యక్తికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలంటే ఉద్యోగం పొందిన కంపెనీల్లో కష్టపడి రాణించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 మాసాల్లోనే ఇప్పటికే లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ప్రత్యేకంగా గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి యువతీ యువకులను కోరారు.

జాబ్ మేళాకు తరలివచ్చిన వివిధ కంపెనీలను ఇక్కడికి వచ్చిన నిరుద్యోగులను మాజీ మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నిరుద్యోగులు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎన్టీఆర్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవం

## హైదరాబాద్‌లో భువనమ్మ చేతుల మీదుగా వీరంకికి సన్మానం



హైదరాబాద్ (చైతన్యరథం): హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవ వేడుకల్లో సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన పలువురిని సన్మానించారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం అందించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, తలసేమియా బాధితులకు అండగా నిలిచిన సేవాదాతలను గౌరవించారు. ముఖ్యంగా గుడివాడ, మచిలీపట్నం పామర్రు మండలం నిమ్మకూరు, తోట్లవల్లూరు, పెనమలూరు వంటి ప్రాంతాల్లో ట్రస్ట్ తరఫున విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తిని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవ అవార్డును అందజేసి నారా భువనేశ్వరి ప్రత్యేకంగా సన్మానించారు. ఆయన నేతృత్వంలో సుమారు 1200 మందికి పైగా రక్తదానం చేయించడం, వేలాది మందికి ఉచితంగా మందులు, కళ్లజోళ్ల పంపిణీ చేయడం, కంటి ఆపరేషన్లు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సుమారు 2500 మంది పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తూ విద్యా రంగానికి కూడా ఆయన విశేష తోడ్పాటు అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయా రంగాల్లో సేవలందించిన 50 మంది మహిళలను జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు చేతుల మీదుగా ఘనంగా సన్మానం జరిగింది.



# కోనేరు అచ్చమాంబ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ (చైతన్యరథం): కోనేరు అచ్చమాంబ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని), తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు అన్నారు. ట్రస్ట్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పడమటలోని హై స్కూల్ రోడ్డు రైతు బజార్ వద్ద ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో 11వ డివిజన్ శానిటరీ కార్మికులకు నూతన వస్త్రాలు, చెత్త సేకరణ తోపుడు బండి, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని ) మాట్లాడుతూ, కోనేరు అచ్చమాంబ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక పేద విద్యార్థులకు విద్యాపరంగా తోడ్పాటు అందిస్తున్నారన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో సైతం ట్రస్ట్ భాగస్వామిగా ఉండటం అభినందనీయమన్నారు. ట్రస్ట్ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన శానిటరీ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేసి సత్కరించుకోవడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. సమాజ సేవ తత్పరత ఉన్న కోనేరు అచ్చమాంబ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. రూ. 50,000 వ్యయంతో డివిజన్ శానిటరీ కార్మికులకు ఉపయోగపడే ఒక ప్లాట్ఫారం రిక్షా, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మేనేజింగ్ ట్రస్టీ కోనేరు వెంకట రమేష్, సభ్యులు నాయిని ఝాన్సీ రాణి, కొల్లిపర రాజ్యలక్ష్మి, కోనేరు రాజేష్, కోనేరు రూపేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయిబాబు, ముమ్మినేని వెంకటప్రసాద్, 11వ డివిజన్ టిడిపి అధ్యక్షులు నాదెళ్ల రాజేష్, సీనియర్ నాయకులు జాస్తి సురేష్, పాలడుగు ప్రసాద్, దేవరపల్లి ఆంజనేయులు, పామర్తి కిషోర్, పట్నాల సదాశివరావు, కొనసాని నాగమణి, రొయ్యూరు శ్రీనివాస్, కలగర్ర మాధవి, మునగాల చిన్న పిచ్చయ్య, యలమంచిలి సత్య వరప్రసాద్, బంగారు మురళీకృష్ణ లతో పాటుగా తోపుడు బండ్లు అందుకున్న చిరు వ్యాపారులు ఆకుల దుర్గ, గుడివాడ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో పేదలందరికీ మేలు

## చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, (చైతన్యరథం): ప్రజలు కేంద్ర రాష్ట్రాల్లో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా పేదలకు మేలు జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని హనుమాన్ నగర్ 14వ లైన్‌లో పీఎం ఉజ్వల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లను కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పేద మహిళల కష్టాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం ఎంతో మందికి మేలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, దీంతో పేదలందరికీ మేలు జరుగుతుందని అన్నారు.గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఆయన విమర్శించారు. సహజ వనరులను కూడా దోచుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ పేదల జీవితాల్లో మార్పులు తీసుకువస్తోందన్నారు."తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి కుటుంబంలో చదువుకునే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే పెన్షన్ల పెంపు ఘనత కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు.ఒకవైపు అమరావతి రాజధాని అభివృద్ధి, మరోవైపు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగిస్తూనే అప్పుల భారంలోనూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని జీవీ అన్నారు. గ్యాస్ సిలిండర్లు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తో కలిసి రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎంపీ శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ముస్లిం మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని )అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ముసాఫిర్ ఖానా సెక్రెటరీ షేక్ అమానుల్లా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నైజాం గేట్ సెంటర్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్‌కు ముస్లిం మైనారిటీలు ఘన స్వాగతం పలికారు. పేద ముస్లిం మైనార్టీల కుటుంబాల వారికి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నతో కలిసి ఎంపీ కేశినేని చిన్ని రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు పవిత్ర మాసం రంజాన్ సందర్భంగాపతి ముస్లిం ఉపవాస దీక్ష చేపట్టి అల్లాహ్ కృప కోసం ప్రార్థన చేస్తారన్నారు. పేద ముస్లిం కుటుంబాల వారు సైతం సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఇలా అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండే నగరం విజయవాడ నగరం అని, ఇటువంటి సాంస్కృతి దేశంలో ఎక్కడా లేదన్నారు. పెద్ద ముస్లిం కుటుంబాల వారికి రంజాన్ తుఫాను అందించేందుకు ముందుకు వచ్చిన నాయకులు అమానుల్లా ఖాన్ ను ఎంపీ అభినందించారు. ఈనెల 16వ తేదీన సోమవారం సాయంత్రం విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్లో జరగనున్న ప్రభుత్వ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మాట్లాడుతూ సర్వమత సమ్మేళనం విజయవాడ నగరం అన్నారు. ఏ మతమైనా ఏ కులమైనా విజయవాడ నగరంలో అన్ని పండుగలు కలిసిమెలిసి జరుపుకుంటారన్నారు. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు జరుగుతున్నాయన్నారు. తిరువూరు వంటి చోట మూడు వేల మందికి ఇఫ్తార్ విందు ఇచ్చి ముస్లిం పక్షపాతి అని చిన్ని నిరూపించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగుజాడల్లో ముస్లింల అభ్యున్నతి కాంక్షించే నాయకుడు ఎంపీ చిన్ని అని చెప్పారు. కార్యక్రమం నిర్వాహకుడు అమానుల్లా ఖాన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరములుగా రంజాన్ మాసంలో పేద ముస్లిం ప్రజలకు రంజాన్ తోఫా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే కరీముల్లా, రాష్ట్ర నాయకులు ఫైజాన్, ఫిరోజ్, రాష్ట్ర స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్, మైనార్టీ సెల్ 55వ డివిజన్ అధ్యక్షుడు జాహీద్, 54వ డివిజన్ అధ్యక్షుడు హాజీబ్, మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షుడు పాల మాధవ, మహిళా విభాగం నాయకులు పి.పద్మ, నంద కుమారి, స్థానిక నాయకులు రమణ, సంతోష్, సత్తార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డి పనితీరు ప్రశంసనీయం

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కితాబు



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, రామకోటయ్య నగర్ సెంటర్ లో 28, 29, 30, 31 డివిజన్లలో 1 కోటి 85 లక్షల రూపాయలతో పూర్తయిన వివిధ అభివృద్ధి పనులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తట్టెడు మట్టిని రోడ్డు పై వేయలేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనులు చేయడంలో, నిధులు సాధించడంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దిట్ట అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వందలకోట్ల అభివృద్ధి పనులు చేసారన్నారు. 3 ఫేజ్ కరెంటు పనులు నెల్లూరు రూరల్ లో జరిగినట్లు రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు. ఎన్నికలు వరకే రాజకీయాలు. ఎన్నికలు లేనివేళ అందరం కలసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలంటే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాగా ఉండాలి అని పది కాలాలు చెప్పుకునే విధంగా పనిచేస్తానన్నారు. అందరం కలసికట్టుగా సాగి 2029 ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 కి 10 స్థానాలు ఒక పార్లమెంటు స్థానాన్ని గెలిచే విధంగా ముందుకు సాగుదామన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేటి సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్, గాంధీ నగర్ మసీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాస దీక్షలను నిష్ఠగా ఆచరిస్తోన్న ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# నెల్లూరులో యూజీడీ పనులకు శ్రీకారం

## పర్యవేక్షిసున్న ధర్మవరం బృందం

నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని 47వ డివిజన్ నారాయణరావుపేటలో ఆదివారం పొంగూరు నారాయణ నాయకత్వంలో, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు మార్గదర్శకత్వంలో యూజీడీ పనులను 47వ డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ టీం సభ్యులు ప్రారంభించారు. ఈ పనులు మేస్త్రీ రాజేష్ పర్యవేక్షణలో, 50వ డివిజన్‌కు చెందిన వెంకట కార్తిక్ (కాంట్రాక్టర్) ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మదనం భేటి మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, టీడీపీ నాయకులు భవాని అశోక్, సురేంద్ర సింగ్, కంచి కృష్ణ, 50వ డివిజన్ ఐటీడీపీ అధ్యక్షులు అంకిత్, కందుకూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు, యువకులు డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. డాక్టర్ గణేష్ కుమార్ మాట్లాడుతూ, మంత్రి పొంగూరు నారాయణ నాయకత్వంలో రహదారులు, డ్రైనేజ్, పార్కులు వంటి అనేక మౌలిక వసతులు అభివృద్ధి చెందాయన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు.



# కేన్సర్ రహిత సమాజం కోసం పాటు పడదాం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు




కోవూరు (చైతన్యరథం): భారతదేశ మహిళలు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటని కోవూరు ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌లోని పద్మావతి ఆడిటోరియంలో బ్రెస్ట్ ఇమేజింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ సెమినార్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్యం కన్నా నివారణే మిన్న అనే నినాదాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మహిళలు క్యాన్సర్ లక్షణాలను సకాలంలో గుర్తించలేక పోతున్నారని తత్ ఫలితంగా 50 శాతానికి పైగా మహిళలు వ్యాధి ముదిరి తీవ్ర స్థాయికి చేరిన దశలో గుర్తిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెస్ట్ క్యాన్సర్ ప్రాణాంతకం అయినప్పటికీ ప్రాథమిక దశలోనే గుర్తిస్తే 90 శాతానికి పైగా కేసులను చికిత్స ద్వారా నయం చేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తల వంటి క్షేత్ర స్థాయి ఆరోగ్య కార్యకర్తలను సమన్వయం చేసుకొని గ్రామీణ మహిళలను చైతన్య పరచాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. వైద్య రంగంలో ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డిజిటల్ మమోగ్రఫీ వంటి విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఇవి అత్యంత ఖచ్చితత్వంతో క్యాన్సర్‌ను గుర్తించగలవని ఆమె తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికత కేవలం నగరాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలలోని పేద మహిళలకు కూడా అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు. స్విమ్స్ వైద్యుల సహకారంతో కోవూరు నియోజకవర్గంలో రెండు నెలల పాటు పింక్ బస్సు ద్వారా 35 ఏళ్లు పైబడ్డ మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించి కొందరు మహిళలలో ప్రాథమిక దశలోనే బెస్ట్ క్యాన్సర్ ను గుర్తించిన తమ అనుభవాలను ఆమె వివరించారు. భవిష్యత్తులో టీటీడీ ప్రభుత్వ మద్దతుతో మరిన్ని మొబైల్ క్యాన్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసి ప్రతి మహిళకు ముందస్తు గుర్తింపు పరీక్షలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. వైద్య శాస్త్రం అనేది కేవలం పరిశోధనా పత్రాలకే పరిమితం కాకుండా సామాన్యుడి ప్రాణాన్ని కాపాడే ఆయుధంగా మారాలని ఆమె వైద్యులను కోరారు. మనందరి అంతిమ లక్ష్యం "క్యాన్సర్ రహిత భారతదేశం" కావాలని ఆమె ఆకాంక్షించారు. రేడియాలజీ డిపార్ట్మెంట్‌కు చెందిన పలువురు ప్రొఫెసర్లు డాక్టర్లు పాల్గొన్నారు.

# పెద్దమ్మగారిపల్లెలో ఘనంగా గంగమ్మ జాతర

కడప (చైతన్యరథం): కమలాపురం నియోజవర్గం కోగటం గ్రామంలో పెద్దమ్మతల్లి దేవర, కంచన్న గారిపల్లె గంగజాతర కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి, కమలాపురం నియోజవర్గం శాసనసభ్యులు పుత్త చైతన్య రెడ్డి తో కలిసి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





హిందూపురం శాసనసభ్యుడు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సప్తగిరి డిగ్రీ,పీజీ కళాశాలలో జరుగుతున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి సమీక్షించారు. 90కి పైగా కంపెనీలు, 5000కి పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టే లక్ష్యంతో ఈ మేగా జాబ్ మేళా నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎట్టకేలకు రాప్తాడు రైల్వే బ్రిడ్జికి మోక్షం

**ఏళ్ల సమస్యకు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో 8నెలల్లో పరిష్కారం, అట్టహాసంగా ప్రారంభోత్సవం.. భారీగా పాల్గొన్న జనం**



రాప్తాడు (చైతన్యరథం): గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరై పనులు ప్రారంభించిన అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం ఆగిపోయిన రాప్తాడు ఫోర్ లైన్ రైల్వే బ్రిడ్జిని కేవలం 8నెలలలోపే పూర్తి చేశామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత కొన్ని ఏళ్లుగా లక్షలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వాహనదారులను ఇబ్బంది పెడుతున్న రాప్తాడు ఫోర్ లైన్ రైల్వే బ్రిడ్జి ఎట్టకేలకు పూర్తైంది. ఆదివారం బ్రిడ్జి ప్రారంభోత్సవం అట్టహాసంగా సాగింది. ముందుగా బ్రిడ్జిని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఆతర్వాత భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు నడుమ పూజలు నిర్వహించి బ్రిడ్జిని ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. ఒక పండుగ వాతావరణంలో బ్రిడ్జి ప్రారంభోత్సవం జరిగింది. ఎమ్మెల్యే సునీత స్వయంగా బ్రిడ్జిపై ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో 2017లో 74కోట్ల రూపాయలతో బ్రిడ్జి మంజూరైందన్నారు. 1.8కిలోమీటర్ల మేర 42 మరియు 44వ జాతీయ రహదారులను కలపడంతో పాటు బెంగళూరు, హిందూపురం, పెనుగొండ, మడకశిర, పావగడ, రాప్తాడు నియోజకవర్గాల ప్రజలు అనంతపురం పట్టణంలోకి రావడానికి మరియు బళ్లారి, గుత్తి, రాప్తాడు వైపుల నుంచి వచ్చే వాహనాలు తిరుపతి, చెన్నై వెళ్లడానికి ఈ బ్రిడ్జి ఉపయోగపడేలా ప్లాన్ చేశారన్నారు. రైలు వచ్చే సమయంలో గేటు వేసినప్పుడు వాహనదారులు ఎక్కువసేపు నిరీక్షించే పరిస్థితి ఉండేదన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం వచ్చేవారు విద్యార్థులు, ఆఫీస్ లకు వెళ్లే ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. 2017లో పనులు ప్రారంభించగా.. 55కోట్ల నిధులతో తమిళనాడుకు చెందిన ఒక కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకొని ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. అయితే 70శాతం పనులు పూర్తి అయ్యాక.. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వంలో ఈ పనులు ఆగిపోయాయన్నారు. ఆ కాంట్రాక్టర్ మిగిలిన పనులను పూర్తి చేయనందున పనులను రద్దు చేశారన్నారు. ఇలాంటి సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి 25 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చామన్నారు. ఎస్కేసీ కాంట్రాక్టర్లు కేవలం 8నెలల్లో పై బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశారన్నారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల బెంగళూరు-చెన్నై- హైదరాబాద్ మూడు రహదారులను కలిపే విధంగా ఉంటుందని.. ఈ మార్గంలో ప్రయాణించే వారికి ఇక కష్టాలు ఉండవన్నారు. దాదాపు ఈ బ్రిడ్జి వలన ఏళ్లపాటు నాతో సహా ఎంతో మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ బ్రిడ్జి అనుకున్న సమయానికన్నా ముందే పూర్తిచేసిన కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. రోడ్డు బాగా ఉందని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, బ్రిడ్జిపై అతివేగంగా వెళ్లవద్దని, ఎమ్మెల్యే సునీత ప్రయాణికులకు, వాహనదారులకు సూచించారు. ఇంకా రాప్తాడు పరిసర ప్రాంతాల్లో ఉన్న అనేక పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

## జననేత పరిటాల రవి వారసుడి ఔదార్యం

**విద్యార్థుల ఇబ్బందులు చూసి సొంత ఖర్చులతో నిర్మాణానికి పూనుకున్న ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి**



ధర్మవరం (చైతన్యరథం): జననేత పరిటాల రవి వారసుడు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆదివారం ముదిగుబ్బ మండలం దొరిగల్లులో ఓ వివాహ వేడుకకు శ్రీరామ్ హాజరయ్యారు. అదే సమయంలో ఆయన గ్రామంలో వెళ్తున్నప్పుడు ప్రభుత్వ పాఠశాల వద్ద 10వ తరగతి విద్యార్థులు చెట్ల కింద కూర్చుని చదువుకుంటుండటం గమనించారు. ఎందుకు మీరంతా చెట్ల కింద ఉన్నారని ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆరా తీయగా పాఠశాలలో భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని వారు సమాధానం ఇచ్చారు. వెంటనే శ్రీరామ్ పాఠశాలను పరిశీలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు, నేడు కింద పాఠశాల నూతన భవనాల నిర్మాణాలు చేపట్టారన్నారు. అయితే అప్పట్లో కేవలం గోడలు మాత్రమే నిర్మించి వదిలేశారన్నారు. 160మంది పిల్లలకు కేవలం నాలుగు గదులే ఉన్నాయని, అవి కూడా అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. గత మూడేళ్లుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ద్వారా విద్యాశాఖ అధికారులతో మాట్లాడారు. నూతన భవనాల నిర్మాణం ప్రతిపాదనలో ఉందని చెప్పారు. దీంతో శ్రీరామ్ వెంటనే తన సొంత ఖర్చులో పైకప్పు నిర్మిస్తానని గ్రామస్థులకు, విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పాఠశాలకు నిధులు కూడా వచ్చేలా కృషి చేస్తానన్నారు. వెంటనే పైకప్పు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీరామ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



మడకశిర మండలం దీహళ్ళి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పాల్గొన్నారు. ఆయన వెంట రాష్ట్ర కుంచిటి గా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జ్ నాయకులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

**స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



మడకశిర (చైతన్యరథం): మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని జిల్లా అధ్యక్షులు,టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని మసీదు సమీపంలో ఉన్నటువంటి ఓ మైదానంలో దాదాపు మడకశిర నియోజకవర్గం లో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ముస్లిం సోదరులకు ఇతర విందులో భోజనం వడ్డించారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఉపవాస విరమణ చేశారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేసి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ :-రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. కౌన్సిలర్లు ఉమాశంకర్. రమేష్.విక్రమ్. బలరాం హనుమంతు. పట్టణ,మండల కన్వీనర్లు నాగరాజు. మాజీ సర్పంచ్ చంద్రప్ప. వాల్మీకి సంఘం అధ్యక్షుడు చింతపండు మోహన్. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబులేసు.మజీద్ ముత్తవల్లి మహబూబ్ బాషా. ముస్లిం మత పెద్దలు.ముస్లిం సోదరులు ఆదిల్. దాదా పీర్. లతీఫ్. బాబు. తదితరులు పాల్గొన్నారు.



కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గ్రామంలో రైల్వే బ్రిడ్జి ప్రక్కన కదిరి నియోజకవర్గంలో భూగర్భ జలాల అభివృద్ధి, జల వనరుల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా మన పల్లె మన నీరు మన అందరి బాధ్యత కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆర్డీవో శర్మ, స్వచ్ఛ్ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ బాను, తదితరులు పాల్గొన్నారు.

## తానా ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న ఈస్టర్ ఎగ్ హంట్ వేడుకలు

అట్లాంటా: ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 12వ తేదీన ఈస్టర్ ఎగ్ హంట్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. కాలేజీవిల్లేలోని ఎవాన్స్‌బర్గ్ స్టేట్ పార్క్ వేదికగా ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పిల్లల కోసం ప్రత్యేకమైన ఎగ్ హంట్‌తో పాటు వినోదాత్మక ఆటలు ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కోడలి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి, రీజినల్ రిప్రెజెంటేటివ్ ఫణి కాంతేటి బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు పర్యవేక్షణలో ఈ ఈవెంట్ జరగనుంది. దీప్తి కోక, భవాని మామిడి, రవీణ తుమ్మల, అనుష ముసునూరి ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. తెలుగు వారందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వానిస్తోంది.

## సిలికానాంధ్ర సిల్వర్ జూబ్లీ "శతక శంఖారావం"

### 1800 మందితో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రయత్నం

కాలిఫోర్నియా: సిలికానాంధ్ర సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మన తెలుగు భాషకు గొప్పదనాన్ని చాటడానికి శతక శంఖారావం పేరుతో భారీ కార్య క్రమాన్ని నిర్వహించను న్నారు. ఈ సందర్భంగా 1800 మంది పిల్లలు, పెద్దలు కలిసి 18





కవితలు (సుమతి శతకం నుంచి 9, వేమన శతకం నుంచి 9) ఆలపిస్తారు. ఆగస్టు 8న ఆక్లాండ్ అరీనాలో తెలుగు పద్యాలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించే మొదటి ప్రయత్నం ఇది. గిన్నిస్ అధికారి వ్యక్తిగతంగా వచ్చి రికార్డు విజయవంతమైతే ప్రకటిస్తారు. తర్వాత తమ పేరుతో వ్యక్తిగత గిన్నిస్ సర్టిఫికెట్‌లు (ఫీజు చెల్లించి) పొందవచ్చు. యువతకు కళాశాల అప్లికేషన్లకు ఇవి చాలా ఉపయోగ కరం. గత 5 నెలల్లో 18 పద్యాలు నేర్చుకోవడం, బోధించడం కీలకమైన అంశం. పద్యా లు, ప్రాక్టీస్‌కు ఆడియో ఫైల్స్... రిజిస్టర్ అయినవారం దరికీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. మొత్తం రోజు వేడుకలకు $25 రిజిస్ట్రేషన్ ఫీజు. అందరూ వెన్యూలో ఫిజికల్‌గా ఉండాలి. రిజిస్టర్ చేసుకోవడానికి: https://silverjubilee.siliconandhra.org/registration/ క్లిక్ చేయండి. రిజిస్ట్రేషన్ చివరి తేదీ మార్చి 31, 2026. ప్రతిష్ఠా త్మక ఓక్‌ల్యాండ్ ఆరీనాలో 15,000 మంది సమక్షంలో తెలుగు పద్యాలు ఆలపించే గొప్ప అవకాశం ఇది.

## జూన్ 19, 20 తేదీల్లో మాటా సింగింగ్ స్టార్ 2026 గాత్ర పోటీలు

ఫిలడెల్ఫియా: మన అమెరికా తెలుగు సంఘం (మాటా) జూన్ 19, 20 తేదీల్లో ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్‌లో నిర్వహించనున్న రెండో కన్వెన్షన్‌లో భాగంగా మాటా సింగింగ్ స్టార్ 2026 పోటీలను నిర్వహిస్తోంది. శాస్త్రీయ లలిత సంగీత విభాగాల్లో ప్రతిభావంతులైన గాయకులను ప్రోత్సహించేందుకు ఈ వేదికను సిద్ధం చేశారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు గాయకులు డాక్టర్ రామాచారి కోమండూరి ఈ పోటీలకు అడ్వైజర్‌గా మెంటర్‌గా వ్యవహరించడం విశేషం. ఈ పోటీలకు సంబంధించి ఆడిషన్స్ ప్రిలిమ్స్ ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయి. సెమీస్ గ్రాండ్ ఫినాలే పోటీలు కన్వెన్షన్ వేదికపై ప్రత్యక్షంగా నిర్వహించబడతాయి. ఇందులో పాల్గొనేందుకు 6 నుంచి 11 ఏళ్ల లోపు వారు సబ్ జూనియర్స్‌గా, 12 నుండి 18 ఏళ్ల వారు జూనియర్స్‌గా 19 ఏళ్ల పైబడిన వారు అడల్ట్స్‌గా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. నమోదు రుసుము 20 డాలర్లుగా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లు మార్చి 22వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఆసక్తి గల వారు వెంటనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మాటా అధ్యక్షుడు రమణ కిరణ్ దుడ్డాగి కన్వెన్షన్ బృందం కోరింది. ఇతర వివరాల కోసం కన్వెన్షన్ వెబ్‌సైట్ లేదా బ్రోచర్‌లోని ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

## 25 నుంచి హెచ్‌టీఏ పికిల్‌బాల్ పోటీలు

పెన్సిల్వేనియా: అమెరికాలోని పెన్సిల్వేనియాలో హారిస్‌బర్గ్ తెలుగు సంఘం (HTA) క్రీడా ప్రియుల కోసం భారీ పికిల్‌బాల్ టోర్నమెంట్-2026ను ప్రకటించింది. ఈ టోర్నమెంట్ మార్చి నెలలో నాలుగు రోజుల పాటు ఉత్సాహంగా సాగనుంది. ఈ క్రీడా పోటీలను దిగ్విజయం చేసేందుకు హెచ్‌టీఏ కార్యవర్గ




సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. స్మాష్ పాయింట్, మెకానిక్స్‌బర్గ్ వేదికగా మార్చి 25 నుంచి 28 వరకు పోటీలు జరుగనున్నాయి. రిజిస్ట్రేషన్ ఫీజు: టీమ్‌కు $50గా ఉంటుంది. ఆసక్తి గల క్రీడాకారులు మార్చి 22 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. మునికుమార్ గిల్లా: ప్రెసిడెంట్ (248-495-5858), సంతోష్ మిట్టప ల్లి: జనరల్ సెక్రటరీ (248-202-6066), సునీల్ పొందూరి: స్పోర్ట్స్ కోఆర్డినేటర్ (631-835-2408) సంప్రదించవచ్చు. రిజిస్ట్రేషన్ సమాచారం: క్రీడాకారులు https://tinyurl.com/HTA-2026 లింక్ ద్వారా లేదా పోస్టర్ లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవ చ్చు. మరిన్ని వివరాల కోసం www.ourhta.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని నిర్వాహకులు కోరారు. ఈ టోర్నమెంట్‌కు సెవెన్ హిల్స్, రెడ్డి శనివారపు, జ్యోతి, సాంబశివరెడ్డి ఎల్లంకితో పాటు పలు సంస్థలు రాయల్ ప్యాట్రన్స్‌గా వ్యవహరిస్తున్నారు.



## రైతులకు కొండంత అండగా.. తానా సేవా కార్యక్రమాలు

**◆1000 మందికి పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు ◆రూ.25 లక్షల వ్యయంతో అందజేత**





తణుకు(చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలోని వీకే ఫంక్షన్ హాల్‌లో తానా ఆధ్వర్యంలో "రైతు కోసం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 1000 మంది రైతులకు 25 లక్షల విలువ గల పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి మార్గదర్శకత్వంలో తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌లావు అభినందనలతో జరిగింది. ఈ కార్యక్రమానికి అప్కాబ్ చైర్మన్



గన్ని వీరాంజనేయులు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను అందిస్తూ తానా చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. రైతులకు అవసరమైన పరికరాలు అందించి వారికి ఆదరువుగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే ఇటీవల అమెరికాలో జరిగిన అల్బనీ అగ్ని ప్రమాదం సమయంలో



తానా టీమ్ స్క్వేర్ వెంటనే స్పందించి బాధిత విద్యార్థులకు అందించిన సహాయం గురించి కూడా ప్రస్తావిస్తూ తానా సేవాభావాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి మాట్లాడుతూ రైతులు దేశానికి అన్నదాతలు.. రైతు కష్టపడితేనే మనకు అన్నం దొరుకుతుంది. వారు కష్టాలు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో కొంతైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో తానా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. రైతులకు అందిస్తున్న పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు వారి వ్యవసాయ పనులను కొంత ఆర్థికంగా ఉపయోగపడి సాగును సులభతరం చేస్తాయని ఆశిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఒకటిగా చేర్చి సమాజానికి తిరిగి ఇవ్వడం తానా లక్ష్యం. విద్య, ఆరోగ్యం, రైతుల సంక్షేమం వంటి అనేక రంగాల్లో తానా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది. రైతులు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. తానా భవిష్యత్తులో కూడా వారి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తణుకు ప్రాంత నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు అందజేయడంతో తానా సేవలను స్థానిక ప్రజలు అభినందించారు. రైతులకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని రైతులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు.

## కువైట్‌లో జనసైనికుల రక్తదాన శిబిరం

కువైట్: ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల ను దృష్టిలో ఉంచుకుని గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్ ఆధ్వర్యంలో కువైట్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కువైట్‌లోని జాబ్రియా బ్లడ్ బ్యాంక్‌లో జనసైనికులు, మెగా అభిమానులు రక్తదానం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి గల్ఫ్‌లోని కువైట్‌లో ఎన్నారై జనసేన నాయకులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కువైట్‌లో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా ఇక్కడి ప్రభుత్వ నిబంధనల మేరకు ఈసారి హంగు, ఆర్భాటాలు లేకుండా రక్తదాన కార్యక్రమం నిర్వహించినట్టు జాతీయ కన్వీనర్ శ్రీకాంత్ తెలిపారు. అలాగే సేవకు మారుపేరుగా నిలిచిన జనసేన పార్టీ అధినే త పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలను అనుసరించి ఆయన బాటలోనే నడుస్తూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కువైట్ కన్వీనర్లు అంజన్



కుమార్, ఆకుల రాజేష్, కో కన్వీనర్లు దండు చంద్రశేఖర్, జగిలి ఒబిలేషు, ఇమ్మిడిశెట్టి సూర్య, కూటమి సభ్యులు, గల్ఫ్ ఎంపవర్‌మెంట్ కో-ఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుదరవల్లి సుధాకర్ రావు, తెలుగుదేశం పార్టీ కువైట్ అధ్యక్షులు మద్దిన ఈశ్వర్ నాయుడు, కొల్లి ఆంజనేయులు,



జనసేన పార్టీ నాయకులు గంగారపు చంద్రశేఖర్, ప్రదీప్, గిడుగు రాంబాబు, గిడుగు యేసుబాబు, యూత్ వింగ్ అల్లం ప్రేమ్ రాయల్, కొమ్మినేని బాలాజీ, రెడ్డి మణి, ఇతర జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. రక్తదానం అనంతరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన నాయకులు కూటమి నాయకులతో కేక్ కట్ చేశారు.

# నావిక్ వ్యవస్థకు అంతరాయం!

● రైళ్ల రియల్‌టైమ్ పొజిషన్,
● ప్రభుత్వ సేవలకు తీవ్ర విఘాతం



న్యూఢిల్లీ: అమెరికా జియో పొజిషనింగ్ సిస్టమ్(జీపీఎస్) వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా భారత్ అభివృద్ధి చేసిన నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టలేషన్(నావిక్) వ్యవస్థకు తీవ్ర అంతరా యం ఏర్పడింది. నావిక్ వ్యవస్థలో భాగమైన నాలుగు ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (ఐఆర్ఎన్ఎస్ఎస్) ఉపగ్రహాల్లో ఒకటైన ఐఆర్ఎన్ఎస్ఎస్1ఎఫ్‌లోని అణు గడియారాలు చెడిపోయాయి. దీంతో దాని ద్వారా అందే పొజిషనింగ్, నావిగేషన్ సేవలు నిలిచిపోయాయి. ఈ ఉపగ్రహాన్ని 2016 మార్చి 10న ఇస్రో ప్రయోగించింది. దీని జీవితకాలం పదేళ్లు కాగా.. ఈ నెల 10వ తేదీతో అది పూర్తయింది. ఈ ఉపగ్రహంలోని మూడు అణు గడియారాల్లో రెండు చెడిపోవటంతో శుక్రవారం నుంచి నావిక్ సేవల్లో అంతరాయం తలెత్తిందని ఇస్రో వర్గాలు శనివారం ప్రకటించాయి.

**11 ఉపగ్రహాల్లో పనిచేస్తున్నవి మూడే..**

పాకిస్థాన్‌తో 1999లో కార్గిల్ యుద్ధం సమయంలో భారత సైన్యం జీపీఎస్ వ్యవస్థను వినియోగించేందుకు అమెరికా అను మతించకపోవటంతో భారత్ సొంతంగా నావిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించి నావిక్‌కు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం 2013 నుంచి ఇప్పటివరకు రూ.2,250 కోట్ల వ్యయంతో 11 ఐఆర్ఎన్ఎస్ఎస్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయో గించింది. అయితే, వీటిలో ప్రారంభ దశలోనే ఆరు ఉపగ్రహాలు విఫలమయ్యాయి. ఒకదాని సేవలను ఉపసంహరించారు. ప్రయోగ సమయంలో రాకెట్లు విఫలం కావటంతో కొన్ని ఉపగ్రహాలు నిర్దేశ కక్ష్యలోకి వెళ్లలేకపోయాయి. గత గురువారం వరకు నాలుగు ఐఆర్ఎన్ఎస్ఎస్ 1బీ, 1ఎఫ్, 1ఎల్, 1జె సేవలం దించాయి. ప్రస్తుతం మూడే పొజిషనింగ్, నావిగేషన్, టైమింగ్ (పీఎన్‌టీ) సేవలు అందిస్తున్నాయి. 1ఎఫ్ పీఎన్‌టీ సేవలకు పనికిరాకున్నా సాధారణ సందేశాలు అందించేందుకు ఉపయోగి స్తామని ఇస్రో వర్గాలు తెలిపాయి. కాగా, ఐఆర్ఎన్ఎస్ఎస్ 1ఐ ఉపగ్రహాన్ని సేవల నుంచి ఉపసంహరించారు.

**అణు గడియారాలే సమస్య**

నేవిగేషన్ సేవలు అందించే ఉపగ్రహాల్లో అణు గడియారాలే అత్యంత కీలకం. వీటిని మనదేశం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకొనేది. దాదాపు రూ.4.23 కోట్లతో యూరప్ దేశాల నుంచి 45 అణు గడియారాలు కొనుగోలు చే సింది. ఒక్కో ఉపగ్రహంలో మూడు గడియారాలు ఉంటాయి. ఈ మూడూ పనిచేస్తేనే ఉపగ్రహం పీఎన్‌టీ సేవలు అందించ గలదు. అయితే, దిగుమతి చేసుకున్న ఈ అణు గడియారాల్లో లోపాలు ఉండటంతో ఉపగ్రహాలు పనికిరాకుండా పోతున్నాయి. దీంతో ఇటీవల ప్రయోగించిన నేవిగేషన్ ఉపగ్రహాల్లో దేశీయంగా అభివృద్ధి చేసిన అణు గడియారాలను వాడారు. నావిక్‌తో ఇప్పటికే 8,700 రైళ్లను అనుసంధానించారు. నావిక్‌ను భారత త్రివిధ దళాలు, ఇతర ప్రభుత్వ శాఖలు కూడా వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం ఈ సేవలకు అంతరాయం ఏర్పడనుంది.

**అణు గడియారం పాడైతే?**

నేవిగేషన్ వ్యవస్థలో అత్యంత కీలకమైనది భూమిపై ఉన్న ఒక వస్తువు లేదా మనిషి స్థానాన్ని అత్యంత కచ్చితత్వంతో గుర్తించటం. ఉపగ్రహం అత్యంత కచ్చితత్వంతో చేయాలంటే అణు గడియారం కూడా కచ్చితత్వంతో పనిచేయాలి. వీటి పనితీరులో ఏమాత్రం తేడా వచ్చినా భూమిపై వస్తువు అసలు స్థానం నుంచి కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు చూపుతుంది. అయితే, అణు గడియారాలు పాడైన ఉపగ్రహాలను నావిగేషన్ పనులను మినహాయించి ఇతర సాధారణ సేవలకు వాడుకోవచ్చు. ప్రస్తుత నావిక్ వ్యవస్థ సరిగా పనిచేయాలంటే కచ్చితంగా నాలుగు ఐఆర్ఎన్ఎ?సఎ?స ఉపగ్రహాలు ఉండాలి. ప్రస్తుతం మూడే పనిచేస్తున్నాయి.

# మోగిన ఎన్నికల నగారా

- నాలుగు రాష్ట్రాలకు షెడ్యూల్ విడుదల
- ఒక కేంద్రపాలిత ప్రాంతానికి ప్రకటన




దేశంలోని నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం తాజాగా ప్రకటించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాలలో మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియను ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికల ప్రకటనతో పాటు వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి.

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

**మొత్తం నియోజకవర్గాలు: 234**

గెజిట్ నోటిఫికేషన్: 30 మార్చి 2026
నామినేషన్ల చివరి తేదీ: 06 ఏప్రిల్ 2026
నామినేషన్ల పరిశీలన: 07 ఏప్రిల్ 2026
నామినేషన్ల ఉపసంహరణ: 09 ఏప్రిల్ 2026
పోలింగ్ తేదీ: 23 ఏప్రిల్ 2026
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026

**పశ్చిమబెంగాల్ ఎన్నికల షెడ్యూల్**

**మొదటి దశ (152 అసెంబ్లీ నియోజకవర్గాలు)**

గెజిట్ నోటిఫికేషన్ విడుదల: 30 మార్చి 2026
నామినేషన్ల చివరి తేదీ: 06 ఏప్రిల్ 2026
నామినేషన్ల పరిశీలన: 07 ఏప్రిల్ 2026
నామినేషన్ల ఉపసంహరణ తేదీ: 09 ఏప్రిల్ 2026
పోలింగ్ తేదీ: 23 ఏప్రిల్ 2026
రెండో దశ (142 అసెంబ్లీ నియోజకవర్గాలు)
గెజిట్ నోటిఫికేషన్ విడుదల: 02 ఏప్రిల్ 2026
నామినేషన్ల చివరి తేదీ: 09 ఏప్రిల్ 2026
నామినేషన్ల పరిశీలన: 10 ఏప్రిల్ 2026
నామినేషన్ల ఉపసంహరణ: 13 ఏప్రిల్ 2026
పోలింగ్ తేదీ: 29 ఏప్రిల్ 2026
ఓట్ల లెక్కింపు: 04 మే 2026
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026

**కేరళ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

**మొత్తం నియోజకవర్గాలు : 140**

గెజిట్ నోటిఫికేషన్ తేదీ: 16 మార్చి 2026
నామినేషన్ల చివరి తేదీ: 23 మార్చి 2026
నామినేషన్ల పరిశీలన తేదీ: 24 మార్చి 2026
నామినేషన్ల ఉపసంహరణ తేదీ: 26 మార్చి 2026
పోలింగ్ తేదీ: 09 ఏప్రిల్ 2026
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026

**అస్సాం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

**మొత్తం నియోజకవర్గాలు : 126**

గెజిట్ నోటిఫికేషన్ తేదీ: 16 మార్చి 2026
నామినేషన్ల చివరి తేదీ: 23 మార్చి 2026
నామినేషన్ల పరిశీలన తేదీ: 24 మార్చి 2026
నామినేషన్ల ఉపసంహరణ తేదీ: 26 మార్చి 2026
పోలింగ్ తేదీ: 09 ఏప్రిల్ 2026
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026

**పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

**మొత్తం నియోజకవర్గాలు: 30**

గెజిట్ నోటిఫికేషన్ విడుదల: 16 మార్చి 2026
నామినేషన్ల చివరి తేదీ: 23 మార్చి 2026
నామినేషన్ల పరిశీలన తేదీ: 24 మార్చి 2026
నామినేషన్ల ఉపసంహరణ తేదీ: 26 మార్చి 2026
పోలింగ్ తేదీ: 09 ఏప్రిల్ 2026
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026

# పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ..

**రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా**

**హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం**



ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీ యుడూ సమర్థించడని అన్నారు. ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన లు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు. 'గత పదిహేనేళ్ల పాలనలో కాంగ్రెస్ అస్సాం వైద్యారోగ్య బడ్జెట్ నుంచి రూ.150 కోట్లు కాజేసింది. ఆ పార్టీ కేవలం తమ కుటుంబాల పాలన కోసమే పని చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ అస్త వ్యస్తంగా ఉండేది' అని అమిత్‌షా విమర్శించారు. అస్సాం రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీసుకురావడానికి సీఎం హిమంత బిశ్వశర్మ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో వైద్యసేవలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా త్వరలో అస్సాం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో హోం మంత్రి అమిత్ షా తరచుగా పర్యటనలు చేస్తున్నారు.

## నడిరోడ్డులో గ్యాంగ్‌స్టర్ దారుణ హత్య

తిరువనంతపురం: కేరళలో ఓ గ్యాంగ్‌స్టర్ దారుణ హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థులు నడిరోడ్డులో అతడిని వేటకొడవళ్లతో నరికి చంపేశారు. శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కొల్లామ్ జిల్లాలోని కరుణగపల్లికి చెందిన గ్యాంగ్‌స్టర్ అలువ అతుల్.. జిమ్ సంతోష్ అనే గ్యాంగ్‌స్టర్‌ను చంపిన కేసులో అరెస్టై జైలుకు వెళ్లాడు. కొన్ని నెలల పాటు జైల్లో ఉన్న అతుల్ తాజాగా బెయిల్ మీద బయటకు వచ్చాడు. ఈ నేపథ్యంలో జిమ్ సంతోష్ గ్యాంగ్ అతుల్‌ను చంపడానికి ప్లాన్ చేసింది. శనివారం అతుల్ తన కారులో పుతియ కావు సమీపంలోని రోడ్డుపై వెళుతున్నాడు. జిమ్ సంతోష్ గ్యాంగ్ ఓ వైట్ కారులో అతుల్ కారును ఫాలో అయింది. కొంతదూరం పోయిన తర్వాత సంతోష్ గ్యాంగ్ కారు అతుల్ కారును వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అతుల్ కారు రోడ్డు పక్క ఉన్న గుంతలోకి దిగిపోయింది.వైట్ కారులోంచి సంతోష్ గ్యాంగ్ సభ్యులు ఐదుగురు వేట కొడవళ్లతో చకచకా కిందకు దిగారు.అతుల్ కారులో ఉండగానే వేట కొడవళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన అతుల్ అక్కడికక్కడే చనిపోయాడు. అతుల్ చనిపోయాడని ధ్రువీకరించుకున్న తర్వాత సంతోష్ గ్యాంగ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అతుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 2025లో జరిగిన సంతోష్ మర్డర్‌కు ప్రతీకారంగానే అతుల్ మర్డర్ జరిగినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## లొంగిపోయిన 119 మంది నక్సలైట్లు

భువనేశ్వర్/ఛత్తీస్‌గఢ్: ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో 119 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఒడిశాలోని కలహండి జిల్లాలో ఆదివారం 11 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఒక డివిజనల్ కమిటీ మెంబర్, నలుగురు ఏరియా కమిటీ మెంబర్లు, ఆరుగురు పార్టీ మెంబర్లు ఉన్నారు. ఆయుధాలను వీరు అధికారులకు అప్పగించారు. లొంగిపోయిన నక్సలైట్లలో చాలా మంది బస్తర్ ప్రాంతంలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు. ఈ 11 మందిపై ప్రభుత్వం గతంలో రూ.1.34 కోట్ల భారీ నగదు బహుమతిని (ఇనామ్) ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్‌లోని జగద ల్పూర్‌లో ఏకంగా 108 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. తమ ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేశారు. లొంగిపోయిన వారిలో 44 మంది మహిళలు కూడా ఉన్నారు. పోలీసులు వీరి నుంచి భారీ డంపును స్వాధీనం చేసుకున్నారు. అందులో 3.61 కోట్ల రూపాయల నగదు, 1.64 కోట్లు విలువ చేసే బంగారం ఉంది. ఇక, లొంగిపోయిన వారిపై 3.29 కోట్ల రూపాయల రివార్డు ఉంది.



# ఉ.కొరియా ఆయుధ పరీక్షలు

**అణ్వస్త్రాలను ప్రయోగించే రాకెట్ లాంచర్ల టెస్టింగ్ ప్రయోగం**

ఉత్తరకొరియా మరో అత్యాధునిక ఆయుధాన్ని పరీక్షించింది. 600ఎంఎం క్యాలిబర్ కలిగిన 12 మల్టీపుల్ రాకెట్ లాంచర్లను పరీక్షించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ మీడియా కేసీఎన్ఏ వెల్లడించింది. ఈవారం అమెరికా, దక్షిణ కొరియా దేశాలు సంయుక్త యుద్ధ విన్యాసాలు చేయడంతో ఉత్తర కొరియా వరుసగా ఆయుధాలను పరీక్షిస్తోంది. దాదాపు 420 కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను అంతం చేసేలా ఈ రాకెట్ లాంచర్లను నిర్మించినట్లు ఆ పత్రిక పేర్కొంది. దీంతోపాటు టాక్టికల్ న్యూక్లియర్ వెపన్స్ శక్తిపై ఓ అవగాహన కోసం దీనిని పరీక్షించినట్లు తెలిపింది. ఈ పరీక్షలను ఉ.కొరియా అధినేత కిమ్ స్వయంగా పర్యవేక్షించారు. ఆయనతోపాటు దేశ వారసురాలిగా భావిస్తున్న కిమ్ జుయే కూడా ఉన్నారు. ఈ పరీక్షల్లో 364 కిలోమీటర్ల దూరంలోని ఓ ద్వీపంలోని లక్ష్యంపై గురిపెట్టినట్లు కేసీఎన్ఏ వెల్లడించింది. ఈ రాకెట్ అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్లు పేర్కొంది. శనివారం ఉ.కొరియా ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను సముద్రంలోకి పరీక్షించి బల ప్రదర్శన చేసింది. రాజధాని ప్యాంగ్యాంగ్ సమీపంనుంచి ఈ క్షిపణులను ప్రయోగించారు.. అవి ఎంతదూరం ప్రయాణించాయో తమకు తెలియదని దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. మరోవైపు, క్షిపణి ప్రయోగాన్ని గుర్తించిన వెంటనే జపాన్ ప్రధాని కార్యాలయం అత్యవసర స్పందన చర్యలు ప్రారంభించింది. క్షిపణి ప్రయోగం తర్వాత సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు జపాన్ తీరదళం అత్యవసర సూచనలు జారీచేసింది.

## సరదాగా.. ఖర్గ్‌పై మరిన్ని

# దాడులు : ట్రంప్ కవ్వింపులు



ఒకపక్క పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగుతుండగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు ఇరాన్ చమురుకు ఆయువుపట్టువంటి ఖర్గ్ ఐలాండ్‌పై సరదాగా మరిన్ని దాడులు చేస్తామంటూ పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఖర్గ్ ద్వీపంపై మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ అన్నారు. ఇప్పటికే తమ దళాలు జరిపిన దాడుల్లో అక్కడ చాలాభాగం ధ్వంసమైందన్నారు. కానీ, సరదాగా తాము మరికొన్నిసార్లు దాన్ని లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. ఇరాన్ యుద్ధం మూడోవారానికి చేరుకుంది. ఖర్గ్‌ని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇప్పటికే అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో వాటిని పూర్తిగా ధ్వంసం చేసినట్లు ట్రంప్ పేర్కొన్నారు. అక్కడి చమురు క్షేత్రాలను మాత్రం టచ్ చేయలేదని వెల్లడించారు.

ఇక యుద్ధం ముగింపునకు సంబంధించి ఒక ఒప్పందం కోసం చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని ట్రంప్ తెలిపారు. అయితే, అందుకు ప్రతిపాదించిన షరతులు సరిపోవన్నారు. దీంతో యుద్ధం ముగించేందుకు ఇప్పుడు తాను సిద్ధంగా లేనని తేల్చిచెప్పేశారు. కాల్పుల విరమణకు సంబంధించిన నిబంధనలు బలంగా ఉండాలన్నారు. అయితే, అవేంటో చెప్పేందుకు ట్రంప్ నిరాకరించారు.

## పశ్చిమాసియాలో..

# సీబీఎస్ఈ ట్వెల్త్ పరీక్షలు రద్దు



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నవేళ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో జరగాల్సిన పరీక్షలను పలుమార్లు వాయిదా వేసిన బోర్డు.. వీటిని రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ దేశాల్లో మార్చి 16నుంచి ఏప్రిల్ 10 వరకు జరగాల్సిన 12వ తరగతి సహా ఇంతకుముందు వాయిదా పడిన పది పరీక్షలను కూడా రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అభ్యర్థుల ఫలితాలను ఏవిధంగా ప్రకటిస్తామనే విషయాన్ని తగిన సమయంలో వెల్లడిస్తామని సీబీఎస్ఈ పేర్కొంది. యూనిట్ టెస్టులు, ప్రీ–బోర్డ్, ప్రాక్టికల్, ప్రాజెక్టువంటి ఇంటర్నల్ మార్కుల ఆధారంగా ఫలితాలను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, పశ్చిమాసియాలో దాడుల కారణంగా ఇటీవల జరగాల్సిన పదో తరగతి పరీక్షల్లో కొన్నింటిని నిర్వహించలేకపోయారు. దీంతో ఆ పరీక్షలను కూడా రద్దు చేస్తున్నట్టు సీబీఎస్ఈ పేర్కొంది.

# అమెరికా–ఇజ్రాయెల్ నౌకలకే హార్ముజ్ బంద్



హార్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం అమెరికా, ఇజ్రాయెల్ నౌకలకే దీనిని మూసివేసినట్టు ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇతర దేశాల నౌకలు స్వేచ్ఛగా ప్రయాణించవచ్చని చెప్పారు. అయితే.. భద్రతా సమస్యల కారణంగా అనేక దేశాలు ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. దీనికి ఇరాన్‌తో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం హార్ముజ్ జలసంధి మీదుగా అనేక చమురు ట్యాంకర్లు, నౌకలు ప్రయాణిస్తున్నాయని తెలిపారు. హార్ముజ్‌లో కృత్రిమ అడ్డంకుల కారణంగా చైనా, ఫ్రాన్స్, జపాన్ తదితర దేశాలు ఇబ్బంది పడుతున్నాయని, త్వరలో ఈ ప్రాంతానికి అవి తమ యుద్ధ నౌకలను పంపనున్నాయని ట్రంప్ ప్రకటించినవేళ అరాగ్చీ ఈమేరకు వ్యాఖ్యానించారు. నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవలి దాడుల్లో గాయపడ్డారని అమెరికా చేస్తున్న వాదనలపైనా స్పందిస్తూ.. ఆయనకు ఎటువంటి సమస్యా లేదని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం మొజ్తాబా తన విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. తమ దేశం పటిష్ఠ స్థితిలో ఉందని, ఏ ఒక్క వ్యక్తిపైనా ఆధారపడి లేదని చెప్పారు. ఒకవేళ కీలక వ్యక్తులకు ప్రాణనష్టం సంభవించినా.. తట్టుకోగలదని చెప్పారు. పరిస్థితి అంతా అదుపులోనే ఉందన్నారు. గత నెలలో జెనీవాలో జరిగిన చర్చల సందర్భంగా.. అమెరికా ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, కుష్నర్లపై తాను గట్టిగా అరిచానని, ఇరాన్ వద్ద 11 అణుబాంబులకు సరిపడా యురేనియం ఉందని బెదిరించానంటూ వచ్చిన ఆరోపణలనూ అరాగ్చీ ఖండించారు. వారు తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. చర్చలకు సంబంధించిన వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయని ఆశిస్తున్నట్టు తెలిపారు.

# నెతన్యాహు మరణంపై కథనాలు..

**స్పందించిన ఇజ్రాయెల్**



ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. యుద్ధంలో ఆయన ప్రాణాలు కోల్పోయారంటూ నెట్టింట ప్రచారం జరుగుతోంది. శుక్రవారం నెతన్యాహు తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసిన వీడియోనే ఈ ఊహాగానాలకు కారణం. తాజాగా ఆయన కార్యాలయం దీనిపై స్పందిస్తూ.. అవన్నీ ఫేక్ అని కొట్టిపారేసింది. అసలేం జరిగిందంటే.. ఇరాన్‌పై యుద్ధం గురించి నెతన్యాహు ఓ సమావేశంలో మాట్లాడారు. దానికి సంబంధించిన వీడియోను ఇటీవల ఆయన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. ఆ వీడియోలో నెతన్యాహు చేతికి ఆరు వేళ్లున్నట్టు కన్పించింది. దానిని ఏఐ వీడియోగా నెటిజన్లు అభివర్ణించారు. ఈ క్రమంలో నెతన్యాహుకి ఏమైంది? అసలు ఆయన ప్రాణాలతో ఉన్నారా? వంటి అనేక ప్రశ్నలను నెటిజన్లు లేవనెత్తారు. యూఎస్ కన్జర్వేటివ్ వ్యాఖ్యాత కాండేస్ ఓవెన్స్ దీనిపై స్పందిస్తూ.. 'బీబీ ఎక్కడ?' ఆయన కార్యాలయం ఎందుకు ఫేక్ ఏఐ వీడియోను విడుదల చేసింది. ఎందుకు తొలగించింది. అమెరికా ప్రభుత్వం ఎందుకు ఆందోళనకు గురవుతోంది' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. మరికొందరు కూడా వీడియోలోని అంశాలపై ప్రశ్నలు లేవనెత్తుతూ పోస్టులు పెట్టారు. దీంతో ఇరాన్ దాడుల్లో ఆయన మృతి చెందారంటూ వార్తలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహు కార్యాలయం వీటిపై స్పందిస్తూ.. ఆయన క్షేమంగానే ఉన్నారని స్పష్టం చేసింది. దీంతో ఊహాగానాలన్నింటికీ చెక్ పడింది.

**వెంటాడతాం.. నెతన్యాహుకి ఇరాన్ వార్నింగ్**

ఇదిలాఉండగా.. ఇరాన్‌కు చెందిన ఐఆర్జీసీ నెతన్యాహుకి హెచ్చరికలు చేసింది. పిల్లల ప్రాణాలు తీసే వ్యక్తిగా ఇజ్రాయెల్ ప్రధానిని అభివర్ణించింది. ఆయన ఇంకా బతికేవుంటే.. శక్తిమేరకు వెంటాడతామని వ్యాఖ్యానించింది. ఆయన మరణంపై వస్తున్న వార్తలు ఫేక్ అని ఇజ్రాయెల్ పేర్కొన్న కొన్ని గంటల్లో ఐఆర్జీసీ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. నెతన్యాహు బతికే ఉన్నారా? అనే అంశం అస్పష్టంగానే ఉందని ఇరాన్ దళాలు పేర్కొన్నాయి. ఆయన మృతిచెంది ఉండొచ్చని.. లేదా కుటుంబంతో సహా దేశాన్ని వీడి ఉండవచ్చని తెలిపాయి.

# మా డ్రోన్ నకళ్లతో దాడిచేస్తూ..

**మాపైనే నిందలా: ఇరాన్**




ఇజ్రాయెల్–అమెరికా, ఇరాన్లమధ్య యుద్ధంలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అగ్రరాజ్య స్థావరాలపై దాడుల పేరిట పశ్చిమాసియాలోని ఆయా దేశాలపై ఇరాన్ పెద్దఎత్తున షాహెద్ డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ క్రమంలోనే అమెరికా, ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ సైనికవర్గాలు తీవ్ర ఆరోపణలు చేశాయి. అమెరికా, ఇజ్రాయెల్ తమ షాహెద్ డ్రోన్లవంటి వాటిని రూపొందించి పలు దేశాలపై దాడులకు పాల్పడుతూ.. ఆ నిందను తమపై మోపుతున్నాయని మండిపడ్డాయి. తమ దేశాన్ని ఉద్దేశపూర్వకంగా ఇరికించేందుకు ఆ డ్రోన్లను జనావాసాలపైకి ప్రయోగిస్తున్నాయని పేర్కొన్నాయి. "సైనిక సవాళ్లను ఎదుర్కోవడంతోపాటు టెహ్రాన్‌కు వ్యతిరేకంగా రాజకీయ శక్తులను కూడగట్టడంలో శత్రుదేశాలు (అమెరికా, ఇజ్రాయెల్) విఫలమయ్యాయి. దీంతో మోసపూరిత వ్యూహాలవైపు మొగ్గు చూపుతున్నాయి. తుర్కియే, కువైట్, ఇరాక్‌వంటి దేశాల్లో ఇటీవల అనేక అనుమానాస్పద దాడులు జరిగాయి. ఈ ఘటనలకు ఇరాన్ బలగాలే కారణమని పాశ్చాత్య మీడియా, శత్రు సంస్థలు నిందించాయి. ఇరాన్‌పై అనుమానాలు రేకెత్తించడంతోపాటు పొరుగు దేశాలతో సంబంధాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఆ దేశాలు పనిచేస్తున్నాయి" అని ఓ సైనిక ప్రతినిధి పేర్కొన్నట్లు ప్రెస్ టీవీ తెలిపింది.

ఇటీవల సైప్రస్‌లోని బ్రిటన్ రాయల్ ఎయిర్ ఫోర్స్ అక్రోటిరి స్థావరంపై ఓ డ్రోన్ దాడి జరిగిందని.. అయితే దీని వెనుక ఇరాన్ ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు. తమ సైనిక కార్యకలాపాలు అత్యంత క్రమశిక్షణతో కొనసాగుతున్నాయన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపైనే దాడులు చేస్తున్నామని, వాటికి బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు. శత్రుదేశాల కుట్రలను ప్రాంతీయ భాగస్వామ్యపక్షాలు తిప్పికొడతాయనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఐక్యత, సహకారాన్ని కొనసాగించడం ద్వారా... దురాక్రమణదారులను నిలువరించడం ముఖ్యమని పేర్కొన్నారు.

# న్యూజిలాండ్‌పై దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ



న్యూజిలాండ్ పర్యటనను దక్షిణాఫ్రికా గెలుపుతో ఆరంభించింది. మౌంట్ మంగునూయ్ వేదికగా జరిగిన తొలి టీ20లో కివీస్‌పై 7 వికెట్ల తేడాతో సౌతాఫ్రికా విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ప్రొటీస్ జట్టు 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన న్యూజిలాండ్ బ్యాటింగ్ చేసింది. సఫారీ బౌలర్ల ధాటికి 14.3 ఓవర్లలో కేవలం 91 పరుగులకే కివీస్ జట్టు కుప్పకూ లింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో నీషమ్(26) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. ప్రొటీస్ బౌలర్లలో న్కోబాని మొకోనా మూడు వికెట్లు సాధించాడు. కోయిట్జీ, బార్ట్‌మన్, కేశవ్ మహరాజ్ తలా రెండు వికెట్లు సాధించారు. అనంతరం 92 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కూడా తీవ్రంగా శ్రమించింది. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ సఫారీలకు చుక్కలు చూపించాడు. అయితే ఓపెనర్ కానర్ ఎస్టర్‌హైజెన్(45) అజేయంగా రాణించాడు. ఫలితంగా సౌతాఫ్రికా16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో మార్‌క్రమ్, డికాక్, రబాడ, ఎంగిడి వంటి సీనియర్లు లేనప్పటికీ.. కేశవ్ మహరాజ్ సారథ్యంలో ప్రొటీస్ యువ జట్టు అద్భుతంగా రాణించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 హామిల్టన్ వేదికగా మార్చి 17న జరగనుంది.




### హాకీ వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్..

# రన్నరప్‌గా భారత్

**ఫైనల్లో ఇంగ్లండ్ చేతిలో ఓటమి**





హైదరాబాద్: హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో ఆసాంతం సత్తా చాటిన భారత మహిళల జట్టుకు తుది పోరులో నిరాశ ఎదురైంది. ప్రపంచ ఆరో ర్యాంకర్ ఇంగ్లండ్‌తో శనివారం ఇక్కడ జరిగిన టోర్నీ ఫైనల్లో సలీమా టేటె సారథ్యంలోని మన జట్టు 2-0తో ఓటమిపాలై రన్నర్‌పతో సరిపెట్టుకుంది. గ్రేస్ (13వ నిమిషం), ఎలిజబెత్ (43వ) ఇంగ్లండ్ తరఫున గోల్స్ చేశారు. అయితే క్వాలిఫయర్స్‌లో సెమీఫైనల్‌కు చేరడం ద్వారా భారత్ ప్రపంచ కప్‌కు ఇప్పటికే అర్హత సాధించిన సంగతి తెలిసిందే. వరల్డ్ కప్ టోర్నీ వచ్చే ఆగస్టు 14 నుంచి 30 వరకు బెల్జియం, నెదర్లాండ్స్ వేదికలుగా జరగనుంది. అంతకుముందు మూడో స్థానంకోసం జరిగిన పోరులో స్కాట్లాండ్ ఏకైక గోల్‌తో ఇటలీపై గెలుపొందింది. కాగా.. భారత్, ఇంగ్లండ్‌తో పాటు స్కాట్లాండ్‌కు కూడా వరల్డ్‌కప్ బెర్త్ దక్కింది.

**ఆది నుంచే దూకుడు**

వరల్డ్ తొమ్మిదో ర్యాంకర్ భారత్ మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. 60 నిమిషాలపాటు అలుపెరగని దాడులతో విజృంభించింది. కానీ బలమైన ప్రత్యర్థి డిఫెన్స్ ఛేదించ లేకపోయింది. రెండో నిమిషంలోనే మనోళ్లకు పెనాల్టీ కార్నర్ లభించినా..నవ్‌నీత్ డ్రాగ్‌ఫ్లిక్‌ను ఇంగ్లండ్ కీపర్ అడ్డుకుంది. మరోవైపు 13వ నిమిషంలో ఇంగ్లండ్‌కు పెనాల్టీ కార్నర్ దక్కింది.

సూపర్ ఫామ్‌లో ఉన్న గ్రేస్ పొరపాటుకు తావియ్యకుండా బంతిని గోల్‌పోస్ట్‌లోకి పంపింది. దాంతో ఇంగ్లండ్ 1-0తో ముందంజలో నిలిచింది. ఒక గోల్ వెనుకంజలో నిలిచినా వెరవకుండా భారత్ తన దాడుల ఉధృతిని పెంచింది. ఇంగ్లండ్ కూడా అంతే దీటుగా బదులివ్వడంతో రెండో క్వార్టర్ హోరాహోరీగా సాగింది. అయితే సర్కిల్ లోపల పాస్‌లను అందుకోవడంలో సమన్వయలోపంతో.. భారత్ గోల్స్ కొట్టే యత్నాలు ఫలించలేదు. నవ్‌నీత్ దాడులతో ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేసినా..సహచరులనుంచి ఆమెకు సహకారం లభించలేదు. మరోవైపు 43వ నిమిషంలో ఇంగ్లండ్‌కు మరో గోల్ చాన్స్ దక్కింది. నీల్ ఎలిజబెత్ కొట్టిన పాస్ భారత డిఫెండర్ మనీషా చౌహాన్ కాలికి తగిలి వెనక్కి వచ్చింది. దానిని మళ్లీ నీల్ గోల్ పోస్ట్‌లోకి పంపడంతో ఇంగ్లండ్ ఆధిక్యం రెట్టింపైంది. ఈ నేపథ్యంలో..స్కోరు సమం చేసేందుకు ద్వితీయార్థంలో భారత్ తీవ్రంగా ప్రయత్నించింది. కానీ ఇంగ్లండ్ డిఫెన్స్ వాటిని సమర్థంగా అడ్డుకుంది. చివరి క్వార్టర్‌లోనూ భారత్ యత్నాలు ఫలించలేదు. మ్యాచ్ ముగిసే క్షణాల్లో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించినా గోల్‌గా మలచలేక పోయింది.

# 15 పాయింట్లు సరికాదు

**- ప్రస్తుత విధానమే బాగుంది**

**- బ్యాడ్మింటన్‌లో కొత్త స్కోరింగ్‌పై సైనా నెహ్వాల్**



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్‌లో కొత్తగా ప్రవేశపెట్టాలను కుంటున్న 15 పాయింట్ల పద్ధతిని మాజీ షట్లర్, ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్ వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 21 పాయింట్లను కుదిస్తే ఆటలో తీవ్రత, పోటీతత్వం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆటకున్న చరిత్రను దెబ్బతీయొద్దని కోరింది. ఇప్పుడు కొనసాగుతున్న స్కోరింగ్ (మూడు గేమ్స్ సిరీస్‌లో 21 పాయింట్ల చొప్పున) విధానాన్ని 3గీ15 ఫార్మాట్‌కు మార్చేందుకు ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వచ్చే నెల 25న డెన్మార్క్‌లోని హార్సెన్స్‌లో జరిగే బీడబ్ల్యూఎఫ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ప్రతిపాదనను సభ్యుల ఓటింగ్ కోసం ఉంచనున్నారు. 'ఈ క్రీడలో ఎలాంటి మార్పులు తేవాలన్నా జాగ్రత్తగా ఆలోచించాకే అమలుపర్చాలి. ప్రస్తుత 21 పాయింట్ల పద్ధతికి ఎన్నో ఏళ్ల నుంచి షట్లర్లు అలవాటు పడ్డారు. మార్పులు తీసుకొస్తే అవి ఈ క్రీడలోని పోటీ సమతుల్యతను దెబ్బతీయకుండా ఉండాలి' అని సైనా సూచించింది.

# లోకేశ్ గోల్డెన్ జంప్



న్యూఢిల్లీ: భారత్ యువ అథ్లెట్ లోకేశ్ సత్యనాథన్ తన అథ్లెటిక్ కెరీర్‌లో అతిపెద్ద విజయాన్ని అందుకున్నాడు. అమెరికాలోని అర్కాన్స్‌లో జరిగిన ఎన్‌సీఏఏ ఇండోర్ ట్రాక్, ఫీల్డ్ చాంపియన్‌షిప్ పురుషుల లాంగ్‌జంప్ విభాగంలో అతడు స్వర్ణ పతకం చేజిక్కించుకున్నాడు. 8.21 మీ. దూరం లంఘించిన లోకేశ్ ఇండోర్ చాంపియన్‌షిప్ లాంగ్‌జంప్‌లో కొత్త జాతీయ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో భారత లాంగ్ జంపర్ల ఆల్‌టైమ్ జాబితాలో జస్విన్ ఆల్డ్రిన్ (8.42మీ.), మురళీ శ్రీశంకర్ (8.41మీ) తర్వాత మూడో స్థానం సాధించాడు. కాగా..డి ఆంద్రే వార్డ్ (యూనివర్సిటీ ఆఫ్ సదరన్ మిస్సిసిపీ) 8.20 మీ. దూరంతో రజతం, తఫాడ్జ్వా చికొంబ (కాన్సస్ యూనివర్సిటీ) 8.15 మీ. దూరంతో కాంస్య పతకం దక్కించుకున్నారు.

# 94వ గ్రాండ్‌మాస్టర్.. మయాంక్

**'ఈశాన్యం' నుంచి తొలి జీఎంగా రికార్డు**



ముంబై: వర్ధమాన చెస్ ఆటగాడు, అసోం రాజధాని గువాహటికి చెందిన 17 ఏళ్ల మయాంక్ చక్రవర్తి భారత 94వ గ్రాండ్ మాస్టర్ (జీఎం)గా నిలిచాడు. స్వీడన్‌లో జరిగిన ఫస్ట్ హోటల్స్ టాలెంట్ యంగ్ టాలెంట్స్ చెస్ టోర్నమెంట్ ఎనిమిదో రౌండ్లో స్వీడన్ ఇంటర్నేషనల్ మాస్టర్ (ఐఎం) ఫిలిప్ లింగ్రెన్‌పై నెగ్గడం ద్వారా మయాంక్ జీఎం హోదాకు అవసర మైన మూడో నార్మ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో 2500 ఎలో రేటింగ్ మార్క్‌ను కూడా దాటాడు. అనంతరం చివరిదైన తొమ్మిదో రౌండ్లో ఇంగ్లండ్ ఆటగాడు జాన్ బి విల్లోతో గేమ్‌ను డ్రా చేసుకున్న మయాంక్ (7 పాయింట్లు) అగ్రస్థానంతో టోర్నీ చాంపియన్‌గా నిలిచాడు. జాన్ బి విల్లోకు రెండోస్థానం, నార్వేకు చెందిన అక్సెల్ బు వాలోయ్‌కు మూడోస్థానం దక్కా యి. ఈ ప్రదర్శనతో మయాంక్.. ఈశాన్య (నార్త్ ఈస్ట్) ప్రాంతం నుంచి గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించిన తొలి ఆటగాడిగా రికార్డుకెక్కాడు. రెండేళ్ల క్రితం ఐఎం హోదా అందు కున్న మయాంక్.. ఆసియా యూత్ చాంపియన్‌షిప్ అండర్-10 విభాగంలో రజతం సాధించాడు.

చైతన్య రథం సినిమా
ఆదివారం 15 మార్చి 2026 X

# ఓపెనింగ్ 200 కోట్లు.. సత్తావుందా?

యావత్ భారతదేశం ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం "ధురంధర్ 2". దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా ఎంతోకాలంగా బాలీవుడ్ సినిమా మిస్సవుతున్న పర్ఫెక్ట్ పాన్ ఇండియా వైబ్‌ని మోసుకొచ్చింది. ఇప్పటికే భారీ ఓపెనింగ్స్‌ని ఖాయం చేసుకున్న ఈ సినిమా డే-1 ఎలాంటి నెంబర్స్ సెట్ చేస్తుందన్న చర్చ బలంగానే వినిపిస్తోంది. పార్ట్ 1 విడుదలకి ముందు ఇంత సెన్సేషన్ సెట్ చేస్తుందని బహుశ మేకర్స్ సైతం భావించి ఉండరు. కానీ సీన్ కట్ చేస్తే ఇండియన్ సినిమా దగ్గర పార్ట్-1 చిత్రాల్లో రికార్డు గ్రాసర్‌గా ధురంధర్ నిలిచింది. ఇక ఇదే ఊపులో పార్ట్-2పై హైప్ నెక్స్ట్ లెవెల్‌కి వెళ్లగా వరల్డ్ వైడ్‌గా ఈ సినిమాకి 200 కోట్ల ఓపెనింగ్స్ వచ్చే ఛాన్స్ ఉందా? అన్న ప్రశ్నకు -లేకపోలేదు అనే ట్రేడ్‌వర్గాలు అంటున్నాయి. 200కోట్ల ఓపెనింగ్స్ ఉన్న సినిమాలన్నీ దాదాపు మన తెలుగు సినిమానుంచే ఉన్నాయి. హిందీ మార్కెట్‌లో మంచి లాంగ్ రన్స్ ఉంటాయి కానీ ఓపెనింగ్స్‌పరంగా 150 కోట్లులోపే ఉన్నాయి. కానీ ఇప్పుడు అయితే ఇప్పుడు ధురంధర్-2కి అడ్వాంటేజ్ ఏంటంటే మన సినిమాలు ఎలాగైతే తెలుగు, హిందీ, ఓవర్సీస్ మార్కెట్‌లలో మంచి ఓపెనింగ్స్‌ని అందుకున్నాయో పాన్ ఇండియా లెవెల్లో ధురంధర్-2కి కూడా దాదాపు ఇలాంటి పరిస్థితి కనిపిస్తుంది. సో ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల ఓపెనింగ్స్ వచ్చినా ఆశ్చర్యం లేదు కానీ ఖచ్చితంగా బాలీవుడ్ చరిత్రలోనే ఇదొక రికార్డు బ్రేకింగ్ ఓపెనర్ అవుతుందని చెప్పడంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు.



# విశ్వరూపం.. స్క్రీన్‌మీద చూద్దాం




నాని కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సినిమా 'దసరా'. ఈ చిత్రాన్ని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించారు. ఇప్పుడు వీరిద్దరి కలయికలో 'ది ప్యారడైజ్' మూవీ రానుంది. అయితే, ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు నటిస్తున్నారు. తిరుపతిలో జరిగిన మోహన్‌బాబు వర్సిటీ 34వ వార్షికోత్సవ వేడుకలకు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల హాజరయ్యారు. కాగా ఈ చిత్రంలో ప్రతినాయకుడైన 'షికంజా మాలిక్' పాత్రను పోషిస్తున్న మోహన్‌బాబు గురించి శ్రీకాంత్ ఓదెల తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ.. "నటుడిగా మోహన్‌బాబు అసలైన సామర్థ్యం గురించి ప్రేక్షకులలో కొంతమందికి ఇంకా పూర్తి అవగాహన లేదు. మనం ఎప్పటినుంచో మిస్సవుతున్న ఆ 'మోహన్‌బాబు'ను తెరపై ఆవిష్కరించడానికి నేను నూటికి నూరుశాతం ప్రయత్నిస్తున్నాను. దీని గురించి నేను ఇప్పుడే ఎక్కువగా మాట్లాడను, ఎందుకంటే సినిమా టీజర్, ట్రైలర్లలో ఆయన గురించి మరింత స్పష్టంగా తెలుస్తుంది' అంటూ శ్రీకాంత్ ఓదెల చెప్పుకొచ్చారు. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాలో నాని సరసన కయాదు లోహర్ నటిస్తుంది. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.

## అక్షయ్‌తో ఆ ఇబ్బంది ఉండేది



నటుడు అక్షయ్ ఖన్నాతో వర్క్ విషయంలో తనకున్న గతానుభవాలను ఓ పాడ్‌కాస్ట్‌లో బాలీవుడ్ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్ పంచుకున్నారు. 1990వ దశకంలో ఆయనతో పనిచేయడానికి ఇబ్బందిపడేదానినని తెలిపారు. ఏ సినిమాలోనైనా అక్షయ్ ఖన్నా ఉన్నారని తెలిస్తే... అబద్ధం చెప్పి తప్పించుకునేదాన్ని అని చెప్పారు. "అప్పట్లో అక్షయ్ అంత చిరాకుగా ఉండటానికి ప్రధాన కారణం ఆయన జుట్టు రాలిపోవడమేనని తర్వాత అర్థమైంది. ఆ వయసులోనే జుట్టు కోల్పోతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యేవారు. ఆ కోపాన్ని సెట్స్‌లో చూపించేవారు. డైలాగులు బాలేవని విమర్శించేవారు. ముఖ్యంగా వర్షం పాటలు చిత్రీకరించేటప్పుడు జుట్టు కనిపించకుండా ఉండేందుకు ఎప్పుడూ టోపీ పెట్టుకునే వారు" అని తెలిపారు. అయితే, ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహించిన 'దిల్ చాహ్తా హై' (2001) సినిమా సమయానికి అక్షయ్ ఖన్నాలో ఊహించని మార్పు వచ్చిందని ఫరా వెల్లడించారు. "తన జుట్టు సమస్యను అక్షయ్ మానసికంగా అంగీకరించిన తర్వాత చాలా ప్రశాంతంగా మారిపోయారు. ఆ సినిమాలో ఎంతో ఉత్సాహంగా పనిచేశారు. ముఖ్యంగా 'కోయి కహే కెహతా రహే' పాటలో ఆమిర్‌ఖాన్, సైఫ్ అలీ ఖాన్‌కంటే అక్షయ్ అద్భుతంగా డ్యాన్స్ చేశారు" అని ఫరా ప్రశంసించారు. ప్రస్తుతం తాను, అక్షయ్ మంచి స్నేహితులమని చెప్పారు. ఆయన నటించిన 'ధురంధర్' చూసి స్వయంగా ఇంటికి వెళ్లి అభినందించినట్లు తెలిపారు. ఆయనకు అనవసరమైన హంగులు, ఆర్భాటాలు నచ్చవని.. తన పనిని మాత్రమే ప్రేమిస్తారని ఫరా ఖాన్ చెప్పుకొచ్చారు.

## శర్వా ప్రాజెక్టు టైటిల్.. 'జార్జి క్రిష్'..



హీరో శర్వానంద్ -శ్రీను వైట్ల కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా టైటిల్‌పై ఇప్పటికే కొన్ని రూమర్స్ వైరల్ అయ్యాయి. వాటిలో 'జార్జ్ క్రిష్' కూడా ఒకటి. అయితే, తాజాగా వినిపిస్తున్న అప్‌డేట్ ప్రకారం ఈ సినిమాకి 'జార్జ్ క్రిష్' టైటిల్‌నే ఫైనల్ చేసినట్టు తెలుస్తోంది. ఈ ఇంట్రెస్టింగ్ టైటిల్ కథనుంచి పుట్టిందేనట. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇక ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. శర్వానంద్ ఈ సినిమా కోసం తన లుక్‌ను మళ్లీ కొత్తగా ట్రై చేయబోతున్నట్టు కనిపిస్తోంది. అయితే, గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' ఏవరేజ్‌గా నిలిచింది. దీంతో, ఎలాగైనా మళ్లీ టాలీవుడ్‌లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల తెగ కష్ట పడుతున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది.

## ఓటీటీకి 'సీతాపయనం'

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా డైరెక్ట్ చేసిన లేటెస్ట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'సీతా పయనం'. ఈ సినిమా ఓటీటీలో విడుదలకు తేదీ లాక్ చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన చిత్రం, ఇప్పుడు 'సన్ ఎన్‌ఎక్స్‌టీ' వేదికగా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమవుతోంది. మార్చి 20నుంచి తెలుగు, తమిళ భాషల్లో సినిమా స్ట్రీమింగ్ కానుంది. స్ట్రీమింగ్ సంస్థ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇక ఈ సినిమాలో అర్జున్ కూతురు ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఇక ఈ సినిమాలో నిరంజన్ హీరోగా నటిస్తుండగా అర్జున్ సర్జా, ప్రకాష్ రాజ్, సత్య రాజ్, బిత్తిరి సత్తి, కోవై సరళ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మరి ఓటీటీలో ఈ సినిమా ఏస్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి. అన్నట్టు 'శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' పతాకంపై ఈ సినిమా నిర్మితమైంది.



## 'కల్యాణికి నటన రాదని చెప్పా'

'కొత్త లోక'తో సెన్సేషన్‌గా మారింది మలయాళ నటి కల్యాణీ ప్రియదర్శన్. ఇప్పటి వరకూ అత్యధిక వసూళ్లు రాబట్టిన మలయాళ సినిమా ఇదే. ఈ క్రేజీ రికార్డు నెలకొల్పిన కల్యాణి గురించి ఆమె తండ్రి, ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ ఆసక్తికర విషయం చెప్పారు. టాలీవుడ్ మూవీతోనే ఆమె నటిగా ఎలా మారిందో ఓ ఇంటర్వ్యూలో వివరించారు. "కల్యాణి సినిమాల్లోకి వస్తుందని మేం ఎప్పుడూ అనుకోలేదు. ఆమె సినిమా సెట్సుకు వచ్చేందుకూ ఇష్టపడేది కాదు. ఆర్కిటెక్ట్ కావాలన్నది తన డ్రీమ్. దాని కోసం ప్రయత్నిస్తుండగా.. ఓరోజు నాగార్జున నాకు కాల్ చేశారు. "హలో!" సినిమాలో హీరోయిన్‌గా మీ అమ్మాయిని అనుకుంటున్నాం' అన్నారు. కల్యాణికి నటన రాదని బదులిచ్చా.

'ఒక్కసారి ప్రయత్నిస్తా నాన్నా.. పోయేదేముంది? ఒకవేళ సెట్ కాలేకపోతే ఆర్కిటెక్ట్‌గా మళ్లీ నా ప్రయత్నాలు నేను చేస్తా' అని చెప్పింది" అని ప్రియదర్శన్ తెలిపారు. కేరళలో పెరగకపోవడంవల్ల కల్యాణి మలయాళం మాట్లాడలేకపోయేదని, దానివల్ల కెరీర్ ప్రారంభంలో ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. వెనకడుగు వేయకుండా అన్నీ నేర్చుకుని ఈ స్థాయికి చేరుకున్న తన కుమార్తెను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. అఖిల్ అక్కినేని హీరోగా దర్శకుడు విక్రమ్ కె కుమార్ తెరకెక్కించిన చిత్రమే 'హలో!'. దీనికి నాగార్జున నిర్మాత. 2017 డిసెంబరులో విడుదలైంది. తర్వాత వరుసగా తెలుగు సినిమాలు 'చిత్రలహరి', 'రణరంగం'లో అవకాశాలు అందుకున్న కల్యాణి.. ప్రస్తుతం మలయాళం సినిమాల్లోనే నటిస్తోంది.

